
శుక్రవారం 6 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

నేడు కేంద్రానికి
**ప్రాథమిక నివేదిక**
వరద నష్టాలపై సీఎం చంద్రబాబు
3

సీఎం సహాయ నిధికి
**భారీ స్పందన**
7



## బల్లకట్టుపై బుడమేరుకు..

3 లో

# ఏపీకి కేంద్రం అండ



- రాష్ట్రానికి పూర్తి మద్దతు, సహాయ సహకారాలు
- గత ప్రభుత్వ నిర్వాకమే విపత్తునకు ఒక కారణం
- సీఎం అవిశ్రాంత సహాయక చర్యలు అమోఘం
- కలెక్టరేటే.. సీఎం క్యాంపు కార్యాలయంగా పనిచేశారు
- అడిగిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాం
- సహాయక చర్యల్లో డ్రోన్ల వినియోగం అద్భుత ప్రక్రియ
- యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య నిర్వహణ ప్రశంసనీయ
- రైతులకు పంట బీమా పథకంతో పూర్తి లబ్ధి చేకూరుస్తాం
- విపత్తుల నివారణకు స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు
- కేంద్రం దృష్టికి బ్యారేజ్ సామర్థ్యం పెంపు అంశం తీసుకెళ్తా
- మీడియాతో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

2 లో



## కదిలిన కేంద్రబృందం

- జిందాల్ సారథ్యంలో వరద ప్రాంతాల పరిశీలన
- భారీ వర్షాలు, వరద నష్టాలపై అంచనాలు
- ఏపీ విపత్తు నిర్వహణ సంస్థలో విస్తృత సమీక్ష
- ఫ్లడ్ ఆపరేషన్ సెంటర్‌ను పరిశీలించిన బృందం
- ప్రకాశం బ్యారేజీ దెబ్బతిన్న గేట్లు పరిశీలన
- బుడమేరు గండ్లను పూడ్చే పనులు చూసిన బృందం
- ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై ప్రయాణించిన సభ్యులు
- వర్షాలు, వరద నష్టాలపై నేరుగా కేంద్రానికే నివేదిక
- రాష్ట్రానికి రానున్న ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్

4 లో

### పొలిటికల్ పెన్‌కౌంటర్



వరదలు వస్తే ఎలా వ్యవహరించాలన్న ఆలోచన సీఎంకు లేదంటూ వైసీపీ డ్రామా ఆర్టిస్టు అంబటి రాంబాబు వ్యాఖ్యానించడం విడ్డూరం. వరద నివారణకు ఏం చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఇప్పుడు డిమాండ్ చేయడం.. అంబటి పిచ్చి పరాకాష్టకు చేరిందనడానికి నిదర్శనం.

*పీకలోతు వరదలోన*
*నానుతుంటె నగరము!*
*మానవతను గాలికొదిలి*
*ఫ్యానుగాళ్ల సంబరము..!?*

*విధ్వంసపు సంస్కృతికి*
*వైసీపీ కేరాఫు..!*
*ఉనికిలేని పార్టీకి....*
*లేదు ఇంక లైఫు గ్రాఫు!!*

*మెళకువొచ్చి రంకెలేసె*
*అసమర్థుడి అంబోతు?*
*చేతగాని చవట మాట*
*పలుకుతుండు.. రాంబోతు!!*

*చంద్రబాబు కృషిని చూసి*
*ప్రజలు పలికె జేజేలు..*
*సమర్థతను తేల్చగలవ..*
*అసమర్థుల మాటలు..!!*

-మహాదేవ

# తీవ్రంగా నష్టపోయాం



- పెద్దమనసుతో సాయం అందించి ఆదుకోండి
- చరిత్రలో కనీవినీ ఎరుగని వరద వచ్చింది
- అప్రమత్తతతో ప్రాణనష్టాన్ని నివారించగలిగాం
- కేంద్రమంత్రి చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ విన్నపం

5 లో

**చంద్రబాబుపై విమర్శలు ఆకాశంపై ఉమ్మేయడమే..**

- జగన్‌పై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

- వివరాలు 10 లో..

**విరాళాలు ఇద్దాం.. సహాయక చర్యల్లో పాల్గొందాం**

- పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు

- వివరాలు 16 లో..

**నందిగం సురేష్, లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్**

- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

- వివరాలు 12 లో..

**నీది నోరా తాటిమట్టా... ఖబడ్దార్ రోజా: పంచుమర్తి**

- వివరాలు 17 లో..

**బుడమేరు పనులు ఎందుకు ఆపారో జగన్‌రెడ్డి చెప్పాలి: దేవినేని** 17

## ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలు



పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టీడీపీ అధిష్టానం

12

మంత్రి లోకేష్ పర్యవేక్షణలో

## శరవేగంగా గండ్ల పూడ్చివేత పనులు



6 లో

వరద బాధిత కుటుంబాలకు..

## నేటి నుంచి నిత్యావసర సరుకులు

- సుమారు 2లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ
- రేషన్ కార్డు లేకుంటే ఆధార్ నమోదు ద్వారా పంపిణీ
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



13

చైతన్యరథం





# ఏపీకి కేంద్రం అండ

- రాష్ట్రానికి పూర్తి మద్దతు, సహాయ సహకారాలు
- గత ప్రభుత్వ నిర్వాకమే విపత్తునకు ఒక కారణం
- సీఎం అవిశ్రాంత సహాయక చర్యలు అమోఘం
- కలెక్టరేటే.. సీఎం క్యాంపు కార్యాలయంగా పనిచేశారు
- అడిగిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాం
- సహాయక చర్యల్లో డ్రోన్ల వినియోగం ఆధునిక ప్రక్రియ
- యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య నిర్వహణ ప్రశంసనీయం
- రైతులకు పంట బీమా పథకంతో పూర్తి లబ్ధి చేకూరుస్తాం
- కేంద్రం దృష్టికి బ్యారేజ్ సామర్థ్యం పెంపు అంశం తీసుకెళ్తా..
- మీడియాతో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

అమరావతి (చైతన్య రథం): కష్ట సమయంలో రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హామీనిచ్చారు. గురువారం ఉదయం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రి ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలతోపాటు వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌ను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు.

ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడినుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. జక్కంపూడి కాలనీ, మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూముకు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ వీక్షించారు. గురువారం సాయంత్రం సీఎం చంద్రబాబుతో కలిసి శివరాజ్‌సింగ్ చౌహాన్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి త్వరగా సాయమందేలా చూస్తామన్నారు.

విజయవాడ నగరంలో ఎవరూ ఊహించని రీతిలో కురిసిన 400 మిమీ వర్షపాతంవల్ల వరద విపత్తు సంభవించిందని.. బుడమేరుకు పడిన గండ్లవల్ల విజయవాడకు క్లిష్టమైన వరద పరిస్థితి తలెత్తిందని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు కలెక్టర్ కార్యాలయాన్నే తన క్యాంపు కార్యాలయంగా మార్చుకొని అధికార బృందానికి నేతృత్వంవహిస్తూ 24గంటలూ శ్రమించి సహాయ కార్యక్రమాలు అమలు చేయడంపట్ల చౌహాన్ ప్రశంసించారు. ఇలాంటి సంక్లిష్టమైన వరద పరిస్థితుల్లో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయడం.. దానికి ముఖ్యమంత్రి నాయకత్వం వహించడం గొప్ప విషయమన్నారు. వరద పరిస్థితిని కేంద్రం గుర్తించిందని.. రాష్ట్రానికి పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థన మేరకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, వైమానిక హెలికాప్టర్లను ప్రధానమంత్రి వెంటనే పంపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ విపత్తు స్పందన బలగాలు కలిసికట్టుగా పనిచేసి వరదబారినపడిన ప్రజలను రక్షించడం, వారి దైనందిక అవసరాలు తీర్చడంలో కృషిచేశాయని మంత్రి పేర్కొన్నారు.

## ప్రభుత్వ పనితనం భేష్..

రాష్ట్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించిన కారణంగానే భారీ ప్రాణనష్టం తప్పిందని.. లేకుంటే పరిస్థితి వేరుగా ఉండేదని మంత్రి అన్నారు. వరద నీటిలో అధికారులు, అనధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కలసి ప్రజాసంక్షేమానికి పనిచేయడం హర్షణీయమన్నారు. వరద విపత్తు ప్రాంతాల బాధ్యతలు ఐఏఎస్‌లకు అప్పగించడాన్ని ప్రశంసించారు. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలపై వరద బాధితుల నుంచి నేరుగా సమాచారం తెలుసుకున్నానని, నిత్యావసరాలైన ఆహారం, పాలు, నీరు సకాలంలో అందించినట్టు చెప్పారన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా వరద సహాయక చర్యల్లో డ్రోన్లను వినియోగించి ప్రజలకు ఆహారం, మంచినీళ్లు అందించడం గొప్ప ఆలోచన, భేషైన చర్యగా మంత్రి అభివర్ణించారు.

> పెను ఉత్పాతాన్ని ఎదుర్కోడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని అభినందించక తప్పదు. విపత్కర పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు కలెక్టర్ కార్యాలయాన్నే క్యాంపు కార్యాలయం చేసుకుని అధికార బృందానికి నేతృత్వంవహిస్తూ.. 24గంటలూ శ్రమించిన ఫలితమే భారీ ప్రాణనష్టాన్ని నియంత్రించగలిగారు. ఇలాంటి సంక్లిష్టమైన వరద పరిస్థితుల్లో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయడం.. దానికి ముఖ్యమంత్రే నాయకత్వం వహించడం గొప్ప విషయం. వరద పరిస్థితిని కేంద్రం గుర్తించింది. రాష్ట్రానికి పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తుంది. వరద నీటిలో అధికారులు, అనధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు కలసి ప్రజాసంక్షేమానికి పనిచేయడం ప్రశంసనీయాంశం.

## కేంద్ర బీమా పథకంతో రైతులకు లబ్ధి

వరద నీరు తగ్గాక పారిశుద్ధ్య కార్యక్రమాలతోపాటు ఫైర్‌ఇంజిన్ల ద్వారా ఇళ్లు, రోడ్లను శుభ్రపరచడం.. అంటువ్యాధులు ప్రబలకుండా యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ.. వీటన్నింటినీ స్వయంగా సీఎం పర్యవేక్షించడం హర్షణీయమని మంత్రి అన్నారు. బుడమేరు గండ్ల పూడ్చడానికి కేంద్ర రక్షణ బలగాల సహాయం అవసరమన్న సీఎం విజ్ఞప్తిమేరకు త్వరలోనే బలగాలను పంపిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కొనేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి ప్రస్తావించారు. 70 యేళ్ల ప్రకాశం బ్యారేజ్‌కు 11.90 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకునే సామర్థ్యం ఉందని.. అయితే ఒకేసారి వరద ముంపును తట్టుకొనే సామర్థ్యాన్ని పెంచే విషయమై ప్రణాళికను రూపొందించాల్సిన అవసరముందన్న సీఎం కోరిన మీదట.. అంచనా వేసేందుకు కేంద్రబృందాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పంపారన్నారు. దీనిపై తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం బుడమేరు సమీపంలో నిర్వహించిన అక్రమ తవ్వకాలు కూడా వరద విపత్తునకు కారణమన్నారు. ఏదేమైనప్పటికీ 1.8 లక్షల హెక్టార్లలో రెండు లక్షల మంది రైతులకు వ్యవసాయ, ఉద్యానవన పంటల నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టాన్ని అంచనా వేసేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, వ్యవసాయ, ప్రణాళిక బృందాలు ఇప్పటికే పని ప్రారంభించారని.. గత ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం కట్టని కారణంగా రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని.. కేంద్ర పంటల బీమా పథకం ద్వారా వచ్చే లబ్ధిని రైతులకు పూర్తిగా దక్కుతుందన్నారు. విపత్కర సమయంలో ప్రజలకు అండగా నిలబడటమే ఎన్‌డీఏ ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని.. ఇప్పటికే రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర బృందాలు తమ అంచనాలను కేంద్రానికి సమర్పిస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమైక్యంగా సంకట పరిస్థితుల నుంచి ప్రజలను గట్టెక్కించే ప్రయత్నం చేస్తూ దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా ఇలాంటి సమస్యలు ఉత్పన్నంకాకుండా చర్యలు తీసుకుంటామని శివరాజ్‌సింగ్ చౌహాన్ ఉద్ఘాటించారు.

## బ్యారేజ్ సామర్థ్యంపై సీఎం చర్చ

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రకాశం బ్యారేజీని 11.90 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి వీలుగా డిజైన్ చేశారని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వివరించారు. అయితే వారంక్రితం కృష్ణా పరివాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో 11 లక్షల 43 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందన్నారు. క్లౌడ్ బరెస్ట్ అయినట్టు ఒకే రోజు విజయవాడ నగరంలో 40 సెం.మీ. వర్షపాతం నమోదైందని వివరించారు.

> నగరం ఇంతటి విపత్తు ఎదుర్కోవడానికి ప్రకృతి వైపరీత్యంతోపాటు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా కారణం. నిర్వర్తించాల్సిన నిర్మాణాత్మక చర్యలపట్ల నిర్లక్షం వహించడం వల్ల పెను ఉత్పాతానికి దారితీసిన విషయం అర్థమవుతుంది. భవిష్యత్‌లో ఇలాంటి సంక్లిష్ట పరిస్థితి పునరావృతం కాకుండా స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు రచించుకోవాల్సిన అవసరముంది. అందుకు బ్యారేజీ సామర్థ్యం పెంపు కూడా ఒక భాగమని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. ఆ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి... రాష్ట్రానికి నావంతు సహకారం అందిస్తాను.

## గత ప్రభుత్వ చర్యల వల్లే వరద విపత్తు

బుడమేరును సుమారు ఏడు వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో డిజైన్ చేయగా.. 30వేల క్యూసెక్కుల వరకూ నీరు రావడంతో మూడుచోట్ల గండ్లుపడి నగరంలోని పలు లోతట్టు కాలనీలు ముంపునకు గురయ్యాయని సీఎం చంద్రబాబు వివరించారు. 2019లో బుడమేరు మరమ్మత్తులకు అయిదు పనులు మంజూరు చేయగా.. గత ప్రభుత్వం ఆ పనులు నిలిపి వేయడంతో నేడు పలుచోట్ల గండ్లు పడి సంకట పరిస్థితి తలెత్తిందన్నారు. ప్రకాశం బ్యారేజీ సామర్థ్యాన్ని 15 లక్షల క్యూసెక్కులకు పెంచేందుకు ఒక సాంకేతిక బృందంతో అధ్యయనం చేయిస్తున్నామని సీఎం చంద్రబాబు మీడియాకు వివరించారు. అలాగే బుడమేరుకు మరమ్మత్తులతో పాటు ఆధునికీకరణకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. ఏటిగట్లను కూడా పటిష్టం చేయనున్నట్లు తెలిపారు.

బుడమేరు వరదలతో నగరంలో చాలా కాలనీలు వరద ముంపునకు గురై వేలాది గృహాలు దెబ్బతినడంతో పాటు ఇళ్లలోని విలువైన సామానులు దెబ్బతిన్నాయని సీఎం చెప్పారు. బుడమేరు గండ్లను పూడ్చేందుకు ఆర్మీ బృందం కూడా రానుందన్నారు. వరదల వల్ల కలిగిన నష్టంపై కేంద్రానికి నివేదిక పంపుతున్నట్టు తెలిపారు. కేంద్ర బృందం కూడా గురువారం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పర్యటించిందని అన్నారు.

## వరద నష్టంపై ఫొటో ఎగ్జిబిషన్

అంతకుముందు వరద నష్టంపై విజయవాడ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి తిలకించారు. కృష్ణా నది, బుడమేరు వరద ముంపునకు గురైన ప్రాంతాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు తదితర విభాగాల ద్వారా రెస్క్యూ, సహాయ పునరావాస చర్యలు, ఆహారం, తాగునీరు, ఇతర సహాయ చర్యలను, జరిగిన పంట, ఆస్తి, పశు నష్టం వివరాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, సమాచార శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా కేంద్రమంత్రికి వివరించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, జి.సంధ్యారాణి, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీలు కేశినేని చిన్ని, డి పురంధేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





# బల్లకట్టుపై బుడమేరుకు..

అమరావతి (చైతన్య రథం): బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పరిశీలించారు. ఉదయం కలెక్టరేట్‌లో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సీఎంను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలిచ్చారు. విరాళాలు తీసుకున్న అనంతరం సీఎం ఎనికేపాడు వెళ్లారు. అక్కడనుంచి పొలాల మీదుగా ప్రయాణించి రైవస్ కాలువ, ఏలూరు కాలువ దాటి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. ఏలూరు కాల్వపై పంటుపై ప్రయాణించి అవతలి గట్టుకు చేరుకుని ముంపును పరిశీలించారు. బుడమేరుకు పడిన గండ్లను పూడ్చే పనులను క్షేత్రస్థాయిలోనే సమీక్షించారు. అనంతరం కేసరపల్లి వంతెనవద్ద బుడమేరు ప్రవాహాన్ని పరిశీలించారు. బుడమేరు డ్రెయిన్‌లో వరద ప్రవాహం వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అక్కడినుంచి మధురానగర్ వెళ్లిన సీఎం ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. ఇరుకైన ప్రాంతంలోకి వెళ్లి మరీ అక్కడ పరిసరాలు పరిశీలించారు. అక్కడనుంచి దేవినగర్, పుసుపుతోట, సింగ్‌నగర్ గవర్నమెంట్ ప్రెస్ పరిధిలో పర్యటించారు. ప్రమాదకర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ పరిస్థితి, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం సమీక్షించారు. దేవీనగర్ ప్రాంతంలో ముఖ్యమంత్రి రైల్వే బ్రిడ్జిపై పర్యటనలో ఉన్న సమయంలోనే ట్రైన్ వచ్చింది. దీంతో ఆ సమయంలో సీఎం పక్కనవున్న ర్యాంప్‌పైకి వెళ్లారు. ట్రైన్ వెళ్లిన తరువాత అక్కడ నుంచి బయలుదేరి కలెక్టరేట్‌కు చేరుకున్నారు.







# నేడు కేంద్రానికి ప్రాథమిక నివేదిక

## వరద నష్టాలపై సీఎం చంద్రబాబు

విజయవాడ (చైతన్య రథం): వరద నష్టంపై శుక్రవారం సాయంత్రానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించనున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. తక్షణ సాయం కోసమే ఈ నివేదిక ఇస్తున్నామని, తర్వాత సమగ్ర నివేదిక కేంద్రానికి పంపుతామన్నారు. గురువారం రాత్రి మీడియాతో మాట్లాడిన చంద్రబాబు.. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరా పునరుద్ధరించామన్నారు. పారిశుద్ధ్య పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి అగ్నిమాపక యంత్రాలను తెప్పిస్తున్నామని, కొన్ని ప్రాంతాలు వినా చాలా ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ జరిగిందన్నారు. బాధిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, ఆయా ప్రాంతాల్లో ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. కూరగాయలన్నీ రూ.2, రూ.5, రూ.10కే అందిస్తామని, ఒక్కో ఇంటికి 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో పప్పు ఇస్తున్నామన్నారు. బాధితుల అవసరాలు తీర్చేందుకు శక్తిమేర కృషి చేస్తున్నామని, ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు. 20కి పైగా మొబైల్ టవర్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, సాధారణ స్థితిపై ప్రజాభిప్రాయం తీసుకున్నామని, ఈ మూడు అంశాల్లోనూ 72శాతం పైగా సానుకూలత వ్యక్తం చేశారని చంద్రబాబు వివరించారు.

**ముమ్మాటికీ వైసీపీ వైఫల్యమే..**

"వరదలకు ప్రధాన కారణం గత వైకాపా ప్రభుత్వమే. మూడు వంతెనలను పూర్తి చేసి ఉంటే ఈ రోజు సమస్య వచ్చేది కాదు. ఆనాడు గండ్లు పూడ్చి ఉంటే ఇబ్బందులు ఉండేవి కావు. భవానీపురం వద్ద నీరు క్రాస్ అవుతుందని ఎవరూ ఊహించరు. బుడమేరులో మూడు గండ్లకు ముమ్మాటికీ వైకాపా ప్రభుత్వ నిర్వాకమే కారణం. అప్పట్లో బుడమేరు కాల్వ అభివృద్ధి పనులను చేపట్టి.. నిధులు కేటాయిస్తే.. దాన్ని నిలిపివేసింది వైకాపా. తప్పు చేసి.. ఎదురు విమర్శలు చేయాలనుకునే వాళ్ల ఆటలు చెల్లవు. 15 లక్షల క్యూసెక్కుల నీరు డిశ్చార్జ్ చేయడానికి వీలుగా ప్రకాశం బ్యారేజీని బలోపేతం చేస్తున్నాం. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటుంటే.. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైకాపా చేసిన తప్పుల కారణంగా 1.40 లక్షల ఇళ్లల్లోకి నీరొచ్చింది. ఏడు లక్షల మందిని మానసిక క్షోభకు గురి చేశారు. ఓ వైపు ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాజకీయాలు చేస్తున్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు ఆర్మీని రప్పిస్తున్నాం" అని సీఎం స్పష్టం చేశారు.







కేంద్రబృందం రంగంలోకి దిగింది. ఏపీలో భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలో ఏపీకి వచ్చిన ఐదుగురు సభ్యుల కేంద్రబృందం గురువారం విస్తృతంగా పర్యటించింది. తొలుత ఏపీ విపత్తు నిర్వహణా సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమైన బృందం వరద పరిస్థితిపై వివరాలు సేకరించింది. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లిన సెంట్రల్ టీం.. అన్ని కోణాల్లోనూ నష్టాలను క్షుణ్ణంగా అంచనా వేసింది. త్వరలోనే కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ఈ సందర్భంగా జిందాల్ స్పష్టం చేశారు.

# కదిలిన కేంద్రబృందం

- జిందాల్ సారథ్యంలో వరద ప్రాంతాల పరిశీలన
- భారీ వర్షాలు, వరద నష్టాలపై అంచనాలు
- ఏపీ విపత్తు నిర్వహణ సంస్థలో విస్తృత సమీక్ష
- ఫ్లడ్ ఆపరేషన్ సెంటర్‌ను పరిశీలించిన బృందం
- ప్రకాశం బ్యారేజీ దెబ్బతిన్న గేట్లు పరిశీలన
- బుడమేరు గండ్లను పూడ్చే పనులు చూసిన బృందం
- ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై ప్రయాణించిన సభ్యులు
- వర్షాలు, వరద నష్టాలపై నేరుగా కేంద్రానికే నివేదిక












## రాష్ట్రానికి రానున్న ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్

అమరావతి (చైతన్య రథం): కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం గురువారం ఏపీలో పర్యటించింది. భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను పరిశీలించింది. వరద ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసింది. దీనికి సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి వీలైనంత త్వరగా అందించి రాష్ట్రానికి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకోనుంది.

**ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో సమీక్ష**

ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో కేంద్ర బృందం సమీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన పరిస్థితులను, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయ పునరావాస చర్యలను రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, జలవనరుల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్‌సీ) వెంకటేశ్వరరావు వివరించారు. అనంతరం.. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను కేంద్ర బృందం పరిశీలించింది.

**ప్రకాశం బ్యారేజీ- దెబ్బతిన్న గేట్ల పరిశీలన**

అనంతరం.. ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లను కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా.. బ్యారేజీ ప్రవాహం, ఇతర వివరాలను కేంద్ర బృందానికి రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు వారికి వివరించారు.

**బుడమేరు గండ్లను పూడ్చే పనుల పరిశీలన**

ఆ తర్వాత.. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్ - కవులూరు వద్ద బుడమేరుకు పడిన గండ్లను, గండ్లను పూడ్చే పనులను కేంద్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను అధికారులు కేంద్ర బృందానికి వివరించారు.

**వరద ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై పర్యటన**

భారీ వర్షాలు, వరదల ధాటికి నీట మునిగిన రామవరప్పాడు రింగ్ రోడ్డుతోపాటు కండ్రిక, పైపుల రోడ్డు, విశాలాంధ్ర కాలనీ, రాధా నగర్, పాత రాజీవ్‌నగర్, కట్టరోడ్, సుందరయ్య నగర్, వడ్డెర కాలనీ, అంబాపురం 16వ లైన్, అజిత్ సింగ్‌నగర్, ప్రకాష్ నగర్, ఎల్‌బీఎస్ నగర్, న్యూ అజిత్ సింగ్‌నగర్, పాయకపురం చేపల మార్కెట్ తదితర ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై కేంద్ర బృందం ప్రయాణించింది. వరద ధాటికి నీట మునిగిన కాలనీలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను స్వయంగా పరిశీలించింది.

వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్‌పి సిసోడియా కేంద్ర బృందంవెంట ట్రాక్టర్‌పై ప్రయాణించి వారికి ముంపు ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వ సహాయక చర్యలను స్వయంగా వివరించారు.

ఈ సందర్భంగా.. ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందికి 10వ బెటాలియన్ కమాండెంట్ వివిఎస్ ప్రసన్న సహాయక చర్యల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ) సలహాదారు (ఆపరేషన్స్ అండ్ కమ్యూనికేషన్) కల్నల్ కెపి సింగ్, కేంద్ర జల సంఘం డైరెక్టర్ (సీడబ్ల్యూసీ) సిద్ధార్థ్ మిత్రా, కేంద్ర జల సంఘం ఎస్‌ఈ (సీడబ్ల్యూసీ-కృష్ణా సర్కిల్) యం రమేశ్‌కుమార్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) డైరెక్టర్ ఆర్ గిరిధర్, ఎన్డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ వివియన్ ప్రసన్న, ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సహాయక చర్యల్లో నిమగ్నమైవున్న ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బందికి సలహాలు, సూచనలు అందించిన రాష్ట్ర టెన్త్ బెటాలియన్ కమాండెంట్ వివిఎస్ ప్రసన్న

# తీవ్రంగా నష్టపోయాం

◆ పెద్దమనసుతో సాయం అందించి ఆదుకోండి
◆ అప్రమత్తతతో ప్రాణనష్టాన్ని నివారించగలిగాం
◆ చరిత్రలో కనీవినీ ఎరుగని వరద వచ్చింది
◆ కేంద్రమంత్రి చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ విన్నపం



అమరావతి(చైతన్యరథం): చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానదికి, బుడమేరుకు వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం వరదకు తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరద నష్టం వివరాలను కేంద్ర మంత్రికి మంత్రి లోకేష్ నివేదిస్తూ... తీవ్రంగా నష్టపోయిన తమ ప్రజలు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు పెద్దమనసుతో సాయం అందించాలని కోరారు. వరద సమయంలో ముఖ్యమంత్రి అప్రమత్తతతో వ్యవహరించి ప్రాణనష్టాన్ని నివారించ గలిగారని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ గురువారం మధ్యాహ్నం స్వాగతం పలికారు. తర్వాత ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను మంత్రి లోకేష్‌తో కలిసి కేంద్ర మంత్రి పరిశీలించారు. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్ లను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రికి మంత్రి లోకేష్ వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్ వద్ద లాండ్ అయి, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వరద వల్ల దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. గేట్ల మరమ్మత్తుల పనుల వివరాలను కేంద్ర మంత్రికి లోకేష్ తెలియజేసారు. తర్వాత జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్ సింగ్ నగర్, అంబాపురం, విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలను మంత్రి లోకేష్‌తో ఎన్డీఆర్ఎఫ్ బోటుపై తిరుగుతూ కలిసి కేంద్ర మంత్రి చౌహాన్ పరిశీలించారు. భారీవరద కారణంగా బుడమేరుకు పడిన గండ్లు పూడ్చేందుకు రేయింబవళ్ళు శ్రమిస్తున్నామని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చౌహాన్ స్పందిస్తూ... వరద కారణంగా జరిగిన నష్టాన్ని త్వరితగతిన భర్తీ చేసేందుకు సాయం అందిస్తామని చెప్పారు. వరద బాధిత ప్రజలను సాదారణ స్థితికి తెచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి చౌహాన్ పర్యటనలో లోకేష్‌తో పాటు మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ పురంధరేశ్వరి, ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకున్నారు. దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌లో వరద నష్టం వివరాలను కేంద్ర మంత్రి చౌహాన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత వరదనష్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి చౌహాన్ సమీక్షించారు. జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి వివరించిన అధికారులు... నష్టంపై నివేదికలు అందజేశారు.











చైతన్యరథం

## ఉపాధ్యాయులకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): సమున్నత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పాత్ర అనిర్వచనీయమైనదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దేశానికి జ్ఞాన సంపన్నులైన, అంకితభావం కలిగిన యువతను అందించేందుకు పాఠశాల, కళాశాల దశల నుంచే బోధన బాధ్యతల్లో ఉన్న వారు తపిస్తారన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వృత్తిలో ఉన్నవారికి బోధనేతర బాధ్యతల భారం లేకుండా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చూస్తుంది. అదిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యుల గౌరవ మర్యాదలను ఈ ప్రభుత్వం కాపాడుతుంది. రేపటి పౌరులను తీర్చిదిద్దేందుకు గురువు స్థానంలో ఉన్నవారు కంకణబద్ధులు కావాలని కోరుకొంటున్నానన్నారు.

## ఉపాధ్యాయులే నాకు నిత్య స్ఫూర్తి

- మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతినే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలలు తెలుపుతున్నానన్నారు. విలువలతో కూడిన విద్యను అందిస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న ఉపాధ్యాయులు తనకు నిత్య స్ఫూర్తి అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



### మంత్రి లోకేష్ పర్యవేక్షణలో

## శరవేగంగా గండ్ల పూడ్చివేత పనులు

అమరావతి(చైతన్యరథం): మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో గురువారం వరద సహాయ చర్యలు పకడ్బందీగా కొనసాగాయి. బుడమేరు గండ్ల పూడ్చివేత పనులను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి డ్రోన్ లైవ్ ద్వారా లోకేష్ పర్యవేక్షించారు. 2వ గండి పూడ్చివేత పనులు దాదాపు పూర్తయ్యాయి. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్న మంత్రి రామానాయుడుతో సమన్వయం చేస్తూ గండ్ల పూడ్చివేత పనులు వేగంగా జరిగేలా మంత్రి లోకేష్ పర్యవేక్షించారు.



# సీఎం చంద్రబాబు గ్రేట్

- ఆయన పనితీరు అందరికీ స్ఫూర్తినిస్తుంది
- కొనియాడిన డిప్యూటీ సీఎం పవన్



అమరావతి(చైతన్యరథం): విపత్తుల సమయాల్లో టెక్నాలజీని ఉపయోగించుకుంటూ బాధితులకు సాయం అందించటమే కాకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు తానే స్వయంగా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ స్వయంగా సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించడం, నేరుగా వరద బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. బాధి తులు పస్తులు ఉండకుండా డ్రోన్లను ఉప యోగించి ఆహారాన్ని అందించటాన్ని ప్రత్యే కంగా ప్రస్తావించారు. ఇలా డ్రోన్ సహా యంతో వరద బాధితులకు ఆహారాన్ని అందించిన ఫొటోలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై జనసేనాని ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారికి సహా యం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే చంద్రబాబును తప్పకుండా అభినందించాలని ట్వీట్ చేశారు. డ్రోన్ల ద్వారా వరద బాధితుల బాధలను ఎలా తగ్గించవచ్చో ఈ ఫొటోలను చూస్తుంటే మనకు అర్థమవుతోంది. ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే ముఖ్యమంత్రి చంద్రబాబును మనం తప్పకుండా అభినం దించాలి. మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్. ఏపీలో మీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అందరికీ స్ఫూర్తినిస్తుందని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

కాగా వరద బాధితుల పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దాతృత్వాన్ని సీఎం చంద్రబాబు కొనియాడిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఏపీకి 5కోట్ల రూపాయలు, తెలంగాణకు కోటి రూపాయల చొప్పున భారీమొత్తంలో విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. దీనిపైనా పవన్ స్పందించారు. మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు అంటూ సీఎం చంద్రబాబుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ అనేవి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం వచ్చి పడింది. వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు (చంద్రబాబు) కష్టపడే విధానం స్ఫూర్తి దాయకం, అభినందనీయం. ఇటువంటి కష్ట సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటు వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నా ను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ యుద్ధ ప్రాతి దికన పాల్గొంటున్నాయి. త్వరలోనే మనం ఈ సంక్షోభం నుంచి బయటపడతామని ఆశిస్తున్నాను" అంటూ పవన్‌కల్యాణ్ ట్వీట్ చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో చంద్ర బాబు పర్యటన తాలూకు ఫొటోలను కూడా పవన్ పంచుకున్నారు.

## వరద బాధితులకు పలువురి విరాళాలు

### మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేసిన ప్రముఖులు

అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. గురువారం పలువురు ప్రముఖులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి వరద బాధితుల కోసం విరాళాల చెక్కులు అందజేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ. 10 లక్షలు, మల్లెల రాజేష్ నాయుడు 10 లక్షలు, అమలాపురం ఎంపీ గంటి హరీష్, రాజమండ్రి ఎంఎల్‌ఏ ఆదిరెడ్డి వాసు, పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న రూ. 5లక్షల చొప్పున అందజేశారు. విజయవాడకు చెందిన బుద్దిరాజు శివాజీ రూ. 5లక్షలు అందజేశారు. దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.











## విజయవాడ వరద బాధితుల కోసం

# సీఎం సహాయ నిధికి భారీ స్పందన

- పెద్ద ఎత్తున స్పందించి విరాళాలకు ముందుకొస్తున్న దాతలు
- సీఎం చంద్రబాబును కలిసి పలువురు విరాళాలు అందజేత

విజయవాడ(చైతన్యరథం): వరదలతో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యల్లో తమ వంతు బాసటగా నిలిచేందుకు పలువురు దాతలు ఉదారత చాటుకుంటున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద ఎత్తున దాతలు ముందుకొచ్చి విరాళాలు అందిస్తున్నారు. గురువారం సాయంత్రం పలువురు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో సీఎం చంద్రబాబును కలిసి విరాళాలు ఇచ్చారు. విరాళం అందించిన వారిలో...

1. ఎస్.బీ.ఐ అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో రూ.5.87 కోట్లు
2. దేవీ సీ ఫుడ్స్ సంస్థ రూ.1 కోటి
3. కృష్ణా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు రూ.50 లక్షలు
4. చిగురుపాటి సాంబశివరావు రూ.5 లక్షలు (గుడిపూడి, సత్తెనపల్లి)
5. సత్తెనపల్లి నియోజకవర్గం, గుడిపూడి గ్రామస్తులు రూ.1 లక్షా 50 వేలు
6. పిన్నిటి ఉషారాణి రూ. 5 లక్షలు
7. ఎంఎస్ఆర్ ఫుడ్స్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ ఎం.శేషారావు రూ.2 లక్షలు (కాకినాడ)
8. పీవీ సత్యనారాయణ రూ.1 లక్ష (విజయవాడ)
9. జాగర్లమూడి చంద్రమౌళి కాలేజీ ఆఫ్ లా స్టూడెంట్స్ రూ.1 లక్ష (గుంటూరు)
10. ఝాన్సీ రాణి, రూ.1 లక్ష (విజయవాడ)
11. ఎం.పిచ్చయ్య రూ.1 లక్ష
12. ఐ.వి. సుబ్బారావు ప్రెసిడెంట్ (ఏపీయూడబ్ల్యుజే), చందు జనార్దన్ ప్రధాన కార్యదర్శి (ఏపీయూడబ్ల్యుజే) రూ.50 వేలు
13. గుడిపూడి మిల్క్ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ సొసైటీ రూ.50 వేలు
14. డాక్టర్ మాధవీలత రూ.50 వేలు
15. ఆరెమండ రవిబాబు రూ.20 వేలు
16. కె.శివసుబ్బారావు, రూ.5 వేలు


అందించారు.

బాధితుల పక్షాన నిలిచేందుకు ముందుకొస్తున్నందుకు విరాళాలు అందించిన వారికి సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.



























## ఎంపీ మాగుంట రూ.1.5 కోట్లు విరాళం

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీ, స్వర్గీయ మాగుంట సుబ్బ రామరెడ్డి అల్లుడు ఆనం శివకుమార్‌రెడ్డి కోటీ 50లక్షల రూపాయల విరాళం అందజేశారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఈ మేరకు చెక్కు అందజేశారు.























## వరద బాధితులకు విరివిగా విరాళాలు

**- సీఎం చంద్రబాబు పిలుపుతో ముందుకొస్తున్న దాతలు**

విజయవాడ(చైతన్యరథం): వరద ప్రభావిత బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుతో పలువురు దాతలు విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారు. సీఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు అందిస్తున్నారు. వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, గృహిణులు తమ వంతుగా బాధితుల కోసం విరాళాలను అందించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి గురువారం విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారిలో....

| | | |
|---|---|---|
| 1. | ఏజీ గెజిటెడ్ ఆఫీసర్స్ జేఏసీ | రూ.8.10 కోట్లు (ఒకరోజు మూలవేతనం) |
| 2. | ఏ.శివకుమార్‌రెడ్డి | రూ.1.50 కోట్లు |
| 3. | ఈ. చంద్రారెడ్డి | రూ.50 లక్షలు |
| 4. | విశ్వభారతి ఇనిస్టిట్యూషన్స్ వైస్ వుడ్స్ | రూ.30 లక్షలు (గుడివాడ) |
| 5. | ఎన్టీఆర్ వెటర్నరీ కాలనీస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ | రూ.25 లక్షలు |
| 6. | బృందావన్ మీటింగ్ ఏజన్సీస్ | రూ.25 లక్షలు |
| 7. | శంకర్ రావు | రూ.25 లక్షలు |
| 8. | మదన్ మోహన్ రావు | రూ.25 లక్షలు |
| 9. | కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్ | రూ.10 లక్షలు |
| 10. | అంబికా అగర్ బత్తీస్ ఆరోమా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ అంబికా కృష్ణ | రూ.5 లక్షలు |
| 11. | అనుమోలు జగన్ మోహన్‌రావు | రూ.5 లక్షలు (రైతు) |
| 12. | అనుమోలు అనార్కలి | రూ. 5 లక్షలు (రైతు) |
| 13. | బుద్దా వెంకన్న | రూ.5 లక్షలు |
| 14. | రమేష్ హాస్పిటల్స్ | రూ.3 లక్షలు |
| 15. | అమరావతి కార్ మెకానిక్స్ అసోసియేషన్స్ | రూ.2 లక్షలు |
| 16. | పి.సుధాకర్ | రూ.1,14,000 |
| 17. | కావూరి దుర్గా మల్లేశ్వర ప్రసాద్ | రూ.1,00,116 (రిటైర్డ్ టీచర్) |
| 18. | శ్రీ విజయదుర్గ పీఠం | రూ.1 లక్ష (అంబేద్కర్ కోనసీమ జిల్లా) |
| 19. | మందలపు జయలక్ష్మి | రూ.1 లక్ష |
| 20. | ఎమ్.గ్రీష్మ | రూ.1 లక్ష |
| 21. | పీఎస్. కమలాదేవి | రూ.1 లక్ష(గృహిణి) |
| 22. | హెచ్.ఎం. ప్రమీలా రాణి | రూ.1 లక్ష |
| 23. | పరుచూరి ప్రమీళా రాణి | రూ.1 లక్ష |
| 24. | ఎం.వి.జి.కుమార్ | రూ.1 లక్ష |
| 25. | పీఎస్ఎస్ఎన్వీ శాస్త్రి | రూ.51 వేలు |
| 26. | ఎం.కృష్ణ | రూ.50 వేలు |
| 27. | వై. ఉమామహేశ్వరరావు | రూ.50,000 (పెన్షనర్) |
| 28. | వి.కస్తూరీబాయి | రూ.50 వేలు |
| 29. | గోవర్థన, గౌతమి, చలపతి | రూ.50,000 |
| 30. | పొలసాని కృష్ణారావు | రూ.10,116(పెన్షనర్) |

## ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల ఒకరోజు వేతనం విరాళం

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ అమరావతి తరపున ఉద్యోగుల ఒకరోజు మూల వేతనాన్ని సీఎం సహాయ నిధికి విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళానికి సంబంధించిన అంగీకార లేఖను గురువారం విజయవాడ కలెక్టరేట్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి జేఏసీ ప్రతినిధులు అందించారు. అనంతర ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తోన్న వర్షాల కారణంగా బుడమేరు వాగు పొంగి విజయవాడలోని పలు ప్రాంతాలు వరదల్లో చిక్కుకుని ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఈ ముంపులో లక్షలాది మంది జలదిగ్బంధంలో చిక్కుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. 74 ఏళ్ళ వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద సహాయక చర్యల్లో స్వయంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ వరదల్లో ఉద్యోగులు కూడా చాలా మంది చిక్కుకున్నారని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం పెద్దన సహాయ చర్యలు చేపట్టిందని బొప్పరాజు అన్నారు. ఏపీలో ఎలాంటి విపత్తులు వచ్చినా ఉద్యోగులు అండగానే ఉంటున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు వరద బాధితుల సహాయం కోసం తమ ఉద్యోగుల తరపున ఒక రోజు మూల వేతనాన్ని సీఎం సహాయ నిధికి అందజేశామని చెప్పారు. ఇందులో అధికారికంగా అన్ని ప్రభుత్వ శాఖలు, సంఘాలు కూడా ఉంటాయని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి మా సమ్మతి లేఖను అందజేశామని చెప్పారు. అలాగే వరదల్లో చిక్కుకున్న చిరుద్యోగులకు కూడా ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నామని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వరదల్లో చిక్కుకున్న వారికి ఉద్యోగులు కూడా చేతనైన సాయం చేయాలని బొప్పరాజు పిలుపు ఇచ్చారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ రూ.2 లక్షల విరాళం

అమలాపురం(చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ 2 లక్షల రూపాయల విరాళం ఇచ్చారు. ఈమేరకు సాత్విక్ తరపున ఆయన తల్లిదండ్రులు టి.రంగ మణి, ఆర్ కాశీ విశ్వనాథ్ గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్‌ను కలిసి చెక్కును అందజేశారు. వరద బాధితులకు తమ వంతు సహాయం అందించిన సాత్విక్, ఆయన తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ అభినందించారు.



# వరద బాధితులకు విరివిగా విరాళాలు




































# గురువులు దైవస్వరూపులు

- సీఎం చంద్రబాబు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మనమంతా సెప్టెంబర్ 5న గురు పూజా దినోత్సవం జరుపుకుంటూ ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తుంటాము. పిల్లల బంగారు భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఉపాధ్యా యులకే ఉంటుంది. అందుకే వారిని దైవ స్వరూపులుగా భావిస్తుంటాం. ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్న గురువులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేం. అందుకే వారికి మనం సర్వదా కృతజ్ఞతతో ఉండాలి. ఉపాధ్యాయులను గౌరవించుకోవడమంటే మన సంస్కృతిని మనం గౌరవించుకోవడమే. అందుకే గురు పూజా దినోత్సవం ఎంతో పవిత్రమైనది. ఈ సందర్భంగా గురువులందరికీ నా హృదయ పూర్వక శుభాభినందనలు అని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.



వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి రూ. కోటి విరాళం అందించిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్.

# మీ బాధ్యత మాది



- వరద బాధితులతో మంత్రి సవిత
- 56వ డివిజన్ లో పర్యటన
- ఇంటింటికీ వెళ్లి మందులు, ఆహారం పంపిణీ చేసిన మంత్రి

విజయవాడ(చైతన్యరథం): మీ బాధ్యత మాది అని వరద బాధితులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. గురువారం విజయవాడ నగరంలోని 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేటలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత పాత రాజరాజేశ్వరిపేట మెయిన్ రోడ్డు, ఫస్ట్, సెకెండ్ లేన్లు, జ్యుడిషియల్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి పాలు, వాటర్ బాటిళ్లు, ఆహార పొట్లాలు, మందులు పంపిణీ చేశారు. జ్వరం, జలుబు వంటి రోగాలు ప్రబలకుండా ఆయుర్వేద మందులను అందజేశారు. వీటిని ఉదయం, రాత్రికి వాడాలని సూచించారు. శుక్రవారం నుంచి బియ్యం ఇతర నిత్యావసర సరకులు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు రేయింబవళ్లు వరద బాధితులను ఆదుకోడానికి పని చేస్తున్నారన్నారు. ఇంటింటికి వచ్చి, ఆహారం, పాలు, వాటర్ బాటిళ్లు, పాలు అందజేస్తున్నామని,ఇంకొందరికి డ్రోన్లు, హెలికాప్టర్లతోనూ పంపిణీ చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. వాటర్ ట్యాంకులతో తాగునీరు అందిస్తున్నామన్నారు. ఆందోళన చెందొద్దని, మీ బాధ్యత మాది అని మంత్రి భరోసా ఇచ్చారు

## మేమంతా బాగున్నామని చంద్రబాబుకు చెప్పండి...

మా కోసం నడుంలోతు నీటిలో వస్తున్నారు. మేమంతా కోలుకున్నాం... బాగున్నాం... చంద్రబాబు బాగుండాలి... అని మంత్రి సవితతో పాత రాజ రాజేశ్వరి పేట వాసులు తెలిపారు. ఇంటింటికీ వెళ్లిన మంత్రి సవిత...అన్నీ అందుతున్నాయా.. అని రెండో లేన్ వాసులను అడిగారు. అన్నీ అందిస్తున్నారని ఆనందం వ్యక్తంచేశారు. ఇవన్నీ ఎవరుఅందిస్తున్నారని మంత్రి అడగ్గా... చంద్రబాబు ఇస్తున్నారని సమాధానమిచ్చారు.చంద్రబాబుకు ఏం చెప్పమంటారు అని అడగ్గా... మేమంతా బాగున్నామని తెలపాలని అక్కడి మహిళలు మంత్రితో తెలిపారు.



## చంద్రబాబుపై విమర్శలు

# ఆకాశంపై ఉమ్మేయడమే..

- విపత్తుల్లో ప్రజలను గాలికొదిలేసిన చరిత్ర జగన్‌ది
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ధ్వజం
- వరద బాధితుల కోసం సీఎం చంద్రబాబు అలుపెరగకుండా శ్రమిస్తున్నారని ప్రశంస



విజయవాడ(చైతన్యరథం): విపత్తులు వచ్చిన సమయంలో ఎప్పుడూ కొంప దాటి బయటికి రాని చరిత్ర ఉన్న జగన్ రెడ్డి, వరద సహాయ చర్యల్లో స్వయంగా పాల్గొంటూ, నిర్విరామంగా శ్రమిస్తూ అటు అధికార యంత్రాంగాన్ని, ఇటు పార్టీ కార్యకర్తలను అందులో మమేకం చేసిన సీఎం చంద్రబాబును విమర్శించడం అత్యంత హేయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ ఇది ఒక రకంగా ఆకాశం మీద ఉమ్మేయడం లాంటిదన్నారు. బెజవాడ చరిత్రలో కనీవినీ ఎరుగని విపత్తు సంభవించిందని, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో వరద ప్రభావం తీవ్రంగా ఉండి, జనం అగచాట్లు పడుతుంటే జగన్‌రెడ్డి ఈ రకంగా ప్రవర్తించడాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. బెజవాడ నగరంలో దాదాపు మూడోవంతుబుడమేరు వరదలో మునిగి పోయిందని, లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని, చంద్రబాబునాయుడు పరిపాలనా దక్షుడు అని మరోసారి రుజువు చేయడానికి ఈ సహాయ కార్యక్రమాలే నిదర్శనమన్నారు. చంద్రబాబు అనుభవజ్ఞుడైన పాలకుడే కాదు,గొప్ప మానవతా విలువలు ఉన్న, సామాన్యుడి కష్టం తెలిసిన నిరంతర ప్రజా చింతనాపరుడని ఈ విపత్తు సమయంలో ఆయన వ్యవహరించిన తీరు స్పష్టం చేసిందన్నారు. ఏడున్నర పదుల వయసులోనూ అలుపెరగకుండా నిరంతరం ప్రజల క్షేమం కోసం తపిస్తున్న యోధుడుగా చంద్రబాబును పల్లా అభివర్ణించారు. ప్రకృతి ప్రకోపాన్ని గుర్తించి దాని నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఏకైక లక్ష్యంతో దాదాపు 72 గంటలకు పైగా ఎక్కడా విశ్రాంతి కూడా తీసుకోకుండా ముంపు ప్రాంతాల్లోనే పర్యటిస్తూ సహాయ చర్యలను వేగవంతం చేసిన తీరు జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో మరే వ్యక్తి చేయనంతగా ఆయన క్షేత్రస్థాయిలో తిరిగిన తీరు, అధికార యంత్రాంగాన్ని చైతన్య పరిచిన విధానం, సహాయ పనుల్లో అలసత్వం ప్రదర్శించిన వారికి సుతిమెత్తగా మందలిస్తూ బాధితుల పట్ల మానవీయంగా ప్రవర్తించాలని చెప్పిన వైనం ఆదర్శనీయమని అన్నారు. వాస్తవం ఇలా ఉంటే జగన్‌రెడ్డి అవివేకంతో చేస్తున్న కువిమర్శలు ప్రజలంతా ఛీ కొట్టేలా ఉంటున్నాయి. గత ఐదేళ్ల పాలనలో కేవలం దోచుకోవడానికి తప్ప ప్రకృతి వనరుల పరిరక్షణకు ఏనాడు చర్యలు చేపట్టలేదని జగన్ తీరును ఎండగట్టారు. ఐదేళ్ల కాలంలో జగన్ ఒక్కరోజు కూడా జల వనరుల శాఖను పూర్తిస్థాయిలో సమీక్షించిన పాపాన పోలేదన్నారు. విజయవాడ నగరానికి సంబంధించి బుడమేరు నుంచి పొంచి ఉన్న ముప్పు నుంచి రక్షించేందుకు సమీక్ష చేసిన దాఖలాలే లేవన్నారు. అసలు వాగుకి, ఏటికి, నదికి, తేడా తెలియని జగన్ రెడ్డి.. అవి ఎటు నుంచి ఎటు ప్రవహిస్తాయో కూడా తెలియనంత అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. ఏ నదికి ఎక్కడ ప్రవాహ అడ్డుకట్టలు, బ్యారేజీలు ఉంటాయి.. అవి ఎలా ఆపరేట్ అవుతాయి అన్నది కూడా తెలియని పరమ నీచ పాలకుడిగా జగన్‌ను ప్రజలు గుర్తుపెట్టుకుంటున్నారని పల్లా అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో జరిగిన విధ్వంసం ఆధారంగా ఏ సామాన్యుడైన ఇదే నిర్ణయానికి వస్తాడన్నారు. చేతనైతే ప్రస్తుత ప్రభుత్వం చంద్రబాబు నేతృత్వంలో చేస్తున్న సహాయ చర్యల్లో జగన్, ఆయన పార్టీ సభ్యులు సాయపడాలని పల్లా హితవు పలికారు. పనిచేస్తున్న వారి కాళ్ళకు అడ్డం పడడం ఈ సమయంలో అంత మంచిది కాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. లేకపోతే బాధితులు.. జగన్‌ను, ఆయన పార్టీని ఎప్పటికీ క్షమించబోరన్నారు. తీవ్రమైన యావగింపుతో ఏ రకంగా ఆగ్రహం వ్యక్తం చేస్తారన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని పల్లా శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## 28 నిల్వ కేంద్రాల్లో అందుబాటులో

# 14,48,302 మెట్రిక్ టన్నుల ఇసుక

*రాష్ట్ర గనులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా*

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలం ముగిసిన తరువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని గనులు, అబ్కారీశాఖల ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. వివిధ రీచ్‌ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టి, రవాణా పరిస్థితులు మెరుగైన తరువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. శుక్రవారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,48,302 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు.

గురువారం 11,218 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 948 మంది దరఖాస్తు చేసుకోగా, వారితోపాటు పెండింగ్‌లో ఉన్న 82 దరఖాస్తుదారులకు 1,129 మెట్రిక్ టన్నుల ఇసుక, మొత్తంగా 1030మంది దరఖాస్తుదారులకు 12,345 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. పలుచోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని మీనా కోరారు.

















చైతన్యరథం

# అసమర్థుడు జగన్‌రెడ్డి!



పులివెందుల ఎమ్మెల్యే, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన చేతకానితనాన్ని, అసమర్థతను మరోసారి రుజువు చేసుకున్నాడు. విజయవాడ నగరం ఐదు రోజులుగా బుడమేరు వరదలో మునిగిపోతే -జగన్ మాత్రం శవాలు లెక్కపెట్టుకునే పనిలో నిమగ్నమయ్యాడు. నగర ప్రజలను ఆదుకునేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు ముందుకొచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉదారత చాటుకుంటుంటే.. విపక్ష హోదాకోసం ఎగబడుతున్న జగన్, బాధిత ప్రజలను మాత్రం విస్మరించాడు. ప్రభుత్వ సహాయక చర్యలకు విఘాతం కలిగించి.. కూటమి నెత్తిన బురద జల్లాలన్న జగన్ ఆలోచనలు అతని ప్రవర్తనలోనే కనిపిస్తోంది. జనమంటే జగన్‌కు చిన్నచూపన్న విషయం.. అతని ఐదేళ్ల విధ్వంస పాలనలో ప్రతి విషయంలోనూ నిరూపితమైంది. శవాల మీద పేలాలు ఏరుకునే రకాన్ని ఉదాహరణగా చూపించాలంటే.. జగన్ ఒక్కడిని చూపిస్తే చాలు!

## 525 గ్రామాలను గోదారిలో ముంచాడు..

జగన్ హయాంలో గోదావరి పోటెత్తినపుడు.. తన నిర్లక్ష్యంతో 525 గ్రామాలను గోదారి పాల్జేసింది జగనే. ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రజలను రక్షించాల్సిన జగన్ -తాడేపల్లి ప్యాలెస్‌లో సమీక్షలతో కాలం వెళ్లబుచ్చడంతో భారీ నష్టమే సంభవించింది. 6 జిల్లాలు, 42 మండలాలు, 100 ఆదివాసీ గ్రామాలు సహా.. మొత్తం 525 గ్రామాలు వరద దెబ్బకు విలవిల్లాడాయి. లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వేలాది పశువులు ఆకలితో నకనకలాడాయి. ఆదివాసీలైతే ఎత్తుగావుండే కొండలు, గుట్టలపైకి కట్టుబట్టలతో వెళ్లి రోజుల తరబడి సాయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. పాలకుడి నుంచి సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో.. అధికారులు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. అప్పటి విపక్ష తెదేపా స్వచ్ఛందంగా సహాయక చర్యలు చేపడితే.. విమర్శలు గుప్పించిన దుర్మార్గ పాలకుడు జగన్. వరద బాధితులకు ఆహారం, మంచినీరు సకాలంలో అందించడంలో విఫలమైన జగన్ సర్కారు, వరదసాయం కింద బాధిత కుటుంబాలకు రూ.2వేలు ప్రకటించి.. వాటినీ సక్రమంగా పంపిణీ చేయక యాతనపెట్టిన ఘట్టాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేరు.

## జనం నీళ్లలో... జగన్ గాలిలో...

గోదావరి వరదతో ప్రజలు పీకల్లోతు నీటిలో మునిగివుంటే.. విహంగ వీక్షణం సాకుతో హెలీకాప్టర్‌లో చక్కర్లుకొట్టి వెళ్లిపోయిన జగన్‌ను బాధ్యతాయుత పాలకుడు అనగలమా? వరద బాధితుల వద్దకు అప్పటి విక్షనేత చంద్రబాబు నేరుగా వెళ్లి పరామర్శించి, సమస్యలు తెలుసుకునేంత వరకూ జగన్‌లో చలనం రాలేదు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు.. పార్టీ యంత్రాంగాన్ని సహాయక చర్యలవైపు మళ్లించారు. టీడీపీ శ్రేణులు నిత్యావసరాలు, పాలు, ఆహారం అందించడం ప్రారంభించిన తర్వాతే.. ముఖ్యమంత్రికి చలనమొచ్చింది. వరదలొచ్చిన 14 రోజుల తరువాత తాడేపల్లి ప్యాలెస్‌నుంచి క్షేత్రస్థాయికి వచ్చిన జగన్.. పరదాలు, బారికేడ్ల మాటున తూతూ పరామర్శలు నిర్వహించారు. అప్పట్లో 6100 కుటుంబాలకు జగన్ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు కేవలం రెండే రెండు!

## విజయవాడ ముంపు పాపం జగన్‌దే..

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాపపు పాలన విజయవాడ ప్రజల శాపమైంది. 2019లో జగన్ సీఎం అయినది మొదలు.. నేడు వరదలు విజయవాడను ముంచెత్తే వరకు జగన్‌కు బుడమేరుకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తాను పూర్తి చేయాల్సిన బాధ్యతను విస్మరించాననే సంగతి కూడా తెలియదంటే రాష్ట్రంపట్ల, ప్రజల శ్రేయస్సు, భద్రతపట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని అర్థం చేసుకొవచ్చు. గత ఐదేళ్ల కాలంలో జగన్ బుడమేరు పెండింగ్ పనులు పూర్తి చేసివుంటే నేడు విజయవాడకు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. ఇది ఒకటైతే.. వైసీపీ మట్టి మాఫియా బుడమేరును అడ్డగోలుగా తవ్వేసి జేబులు నింపుకోవడం ఒక పాపమైతే, అక్రమ నిర్మాణాలకు అడ్డగోలుగా అనుమతులిచ్చి బుడమేరు ప్రవాహానికి గండి కొట్టడం మరో పాపం. ఆ పాపాలే శాపాలై విజయవాడను వరద ముంచెత్తే పరిస్థితి వస్తే.. నిస్సిగ్గుగా ముంపు బాధితుల పరామర్శకు రావడం జగన్‌కే చెల్లు. పైగా వరద బాధితులను ఓదార్చడానికి వచ్చి.. అమ్మఒడి వస్తుందా? విద్యాదీవెన అందుతుందా? అంటూ బురద రాజకీయాలకు పాల్పడటం జగన్‌కే సాధ్యమైన పని. అందుకే.. వైసీపీ మాజీమంత్రి బొత్స సత్యనారాయణను రాజరాజేశ్వరిపేట మహిళలు తరిమితరిమి కొట్టారు. నందిగామలోనూ మాజీ ఎమ్మెల్యే మొండితోక అరుణ్‌కుమార్‌ను బాధితులు పరుగులు పెట్టించారు. రానున్న కాలంలో ఇలాంటి పరిస్థితిని రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి కల్పిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు.

## బాధితులకు బాసటేదీ జగన్?

2019-24 మధ్యకాలంలో రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు సహాయ సహకారాలు అందచేతకు పార్టీ శ్రేణులు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చి ప్రజలను ఆదుకున్నారు. నేడు విజయవాడ చరిత్రలో ఎన్నడూ లేని విపత్తును సంభవిస్తే.. వైసీపీ శ్రేణులను జగన్ ఆమాత్రం పిలుపునివ్వకపోవడం సిగ్గుచేటు!

## ఆపద్బాంధవుడు చంద్రన్న

ఐదు రోజులు... రోజుకు రెండు గంటలే నిద్ర... 22 గంటలపాటు బుడమేరు వరద ప్రమాదం నుండి ప్రజల రక్షణ కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు, సహాయక చర్యలపైనే దృష్టి... అనునిత్యం యంత్రాగాన్ని అప్రమత్తం చేస్తూ... మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలను బాధితుల వద్దకు పంపించి ధైర్యం చెబుతూ.. కావాల్సిన ఆహారం, మంచినీరు అందించేందుకు చర్యలు చేపడుతూ... ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న నాయకుడు చంద్రబాబునాయుడు. వరద ముంపు ప్రాంతాలైన అజిత్‌సింగ్ నగర్, కండ్రిక, పాయకాపురం, నందమూరినగర్, వైఎస్ఆర్ కాలనీ, రాజరాజేశ్వరిపేట, భవానీపురం, సితారా సెంటర్, కబేళా సెంటర్, రామలింగేశ్వర్‌నగర్ ముంపు ప్రాంతాల నుంచి బాధితులను రక్షించేందుకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేస్తోన్న కృషిని రాష్ట్రం మొత్తం గమనిస్తోంది. విరుచుకుపడిన వరదకు ఎదురెళ్లి బాధితులకు ధైర్యం చెబుతూనే.. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టి.. 72 గంటల వ్యవధిలో పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చిన చంద్రబాబు సమర్థత మాటల్లో చెప్పగలిగేది కాదు. క్రైసిస్ మేనేజిమెంట్‌లో అపార అనుభవం కలిగిన చంద్రబాబు నిర్వహించిన 'ఆపరేషన్ ఫ్లడ్' అద్భుత ఫలితాలనే ఇచ్చింది. భారీ ప్రాణనష్టం తప్పింది. లక్షలాది ఆహార ప్యాకెట్లు, మంచినీరు, పాలు, రొట్టెలు, బిస్కెట్లతో బాధితుల ఆకలి కేకలకు బ్రేకుపడింది. వందలాది బోట్లను రంగంలోకి దింపి ముంపునుండి బాధితులను పునరావాస కేంద్రాలకు చేర్చారు. వరద బురద నుంచి నగరానికి విముక్తి కలిగించే కార్యక్రమాలు మొదలయ్యాయి. అందుకు వందలాది ఫైరింజన్లు నిర్విఘ్నంగా పని చేస్తున్నాయి. వరద బాధితులను ఇంకెన్ని విధాలుగా ఆదుకోవాలో అన్ని అంశాలపైనా నిరంతర సమీక్షలు జరుగుతున్నాయి. ఇన్ని చక్కదిద్దుతూనే.. అనుక్షణం వరద బాధితుల మధ్యనేవుంటూ.. ప్రతి సమస్యనూ పరిష్కరిస్తూ.. ప్రజలపట్ల తనకున్న నిబద్ధత చాటుకున్నారు చంద్రబాబు. వరద ప్రభావిత ప్రాంత పర్యటనల్లో ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా.. ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పరుగులు తీస్తున్న సీఎం చంద్రబాబు -ప్రజా హృదయాలను గెలుచుకున్నారు. దారిలేని ప్రాంతాలకు ప్రొక్లెయిన్లమీద.. వాగు గట్ల పరిశీలనకు పంటుమీద.. చివరకు రైల్వే ట్రాకులపైనా ప్రమాదాలను లెక్కచేయకుండా పరుగులు తీస్తున్న చంద్రబాబు.. ప్రజాశ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే నాయకుడినని మరోసారి రుజువు చేసుకున్నారు. పడవలు, బోట్లు వెళ్లలేని ప్రదేశాల్లోకి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీరు అందిస్తూ తన పరిపాలనదక్షతను నిరూపించుకోవడం ప్రశంసనీయాంశం. ఇవన్నీచూస్తున్న చేతగాని జగన్‌కు కడుపు మండుతోంది. ప్రజలకు మేలు చేస్తున్న చంద్రబాబుపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తూ.. బురద రాజకీయానికి పాల్పడుతున్నాడు. చంద్రబాబు ఇంటిని ముంచేందుకు కుట్రపూరితంగా వైసీపీకి చెందిన ఐదు పెద్దపడవలను ప్రకాశం బ్యారేజీవైపు పంపించాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చంద్రబాబు ఇంటిని ముంచాలనే దురుద్దేశంతో ఓ పెద్ద పడవను ఇలాగే బ్యారేజీ గేటుకు అడ్డుపడేలా చేశారు. ఐదేళ్ల జగన్ పాలనకు ప్రజలు బుద్ధిచెప్పారు. ప్రజలను ఆదుకునే పాలకులకు అడుగడుగునా అడ్డుతగిలితే.. ఈసారి తరిమి కొడతారు. ఆరోజు ఎంతో దూరంలో లేదు.

- వర్ల కుమార్ రాజా, పామర్రు ఎమ్మెల్యే

# నందిగం సురేష్, లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

- సురేష్‌కు 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు
- గుంటూరు జైలుకు తరలింపు
- తలశిల రఘురామ్, దేవినేని అవినాష్ కోసం గాలింపు
- టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు





అమరావతి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైసీపీ నాయకులు, మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను,ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనను కోర్టు ముందు హాజరుపరచగా రెండు వారాల రిమాండ్ విధించింది.

టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన సంగతి తెలిసిందే. దీంతో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను అరెస్టు చేసేందుకు బుధవారం ఉద్దండరాయునిపాలెంలోని ఆయన ఇంటికి తుళ్లూరు పోలీసులు వెళ్లారు. దాదాపు 15 నిమిషాలు అక్కడే వేచి చూశారు. అక్కడ లేరని తెలియడంతో వెనుదిరిగారు. అరెస్టు భయంతో సురేష్ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయి సెల్‌ఫోన్ స్విచాఫ్ చేశారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ఆయన ఎక్కడున్నారో పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నిస్తున్నారనే సమాచారంతో ఏపీ పోలీసులు అక్కడికి వెళ్లారు. పక్కా సమాచారంతో అక్కడ ఆయనను అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల అనంతరం గురువారం సాయంత్రం ఆయనను మంగళగిరి కోర్టులో హాజరు పర్చారు. దీంతో సురేష్‌కు రెండు వారాల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజ భర్త శ్రీనివాసరెడ్డిని కూడా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడుగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని మంగళగిరి పోలీసులు గురువారం అరెస్టు చేశారు.ఆయనను కోర్టు ముందు హాజరు పరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కాగా, ఈ కేసులో వైసీపీ నేతలు తలశిల రఘురామ్, దేవినేని అవినాష్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారి కోసం గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పోలీసులు 12 బృందాలను ఏర్పాటు చేసి, తీవ్ర స్థాయిలో గాలిస్తున్నారు.

## జోగి రమేష్ ఎక్కడ?

టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌కు హై కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించిన నేపథ్యంలో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. నందిగం సురేష్ అరెస్ట్‌తో భయపడిన జోగి ఏపీ నుంచి పారిపోయారని అనుమానాలు వస్తున్నాయి. నందిగం సురేష్‌ను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన పోలీసులు.. జోగి రమేష్ కూడా హైదరాబాద్ లోనే ఉన్నట్లు సమాచారం అందుకున్నారు. ఈ క్రమంలోనే జోగి రమేష్, అతని అనుచరుల కోసం ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. మూడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు పోలీసులు.తాజాగా ఈకేసులో హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్, అమీర్‌పేట్‌లోని ఆయన నివాసాల్లో పోలీసులు గాలిస్తున్నారు. దీంతో పాటు.. ఇతర రాష్ట్రాల్లోనూ జోగి రమేష్ కోసం గాలింపు చేపట్టారు.

## ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**పార్టీ నుంచి సస్పెండ్ చేసిన టీడీపీ అధిష్ఠానం**

అమరావతి: తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు ఓ మహిళ లేఖ రాశారు. ఎమ్మెల్యే వేదింపులను పెన్ కెమెరాలో రికార్డు చేసినట్లు ఆమె తెలిపారు. రాత్రి వేళల్లో మెసేజ్‌లు పంపి వేధించారని లేఖలో పేర్కొన్నారు.



తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హెటల్‌కు పిలిపించి వేధించారని ఆరోపించారు.

ఈ ఘటనను టీడీపీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. ఎమ్మెల్యే ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. దీనిపై ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

### ముంపు బాధితుల ఇళ్లవద్దనే

# నిత్యావసర సరుకుల పంపిణీ

### మంత్రుల బృందం నిర్ణయం



విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులకు ఏ విధంగా ప్రభుత్వం సహాయం అందించాలన్న విషయమై, ముఖ్యంగా నిత్యావసర సరుకుల పంపిణీపై మంత్రుల బృందం చర్చించింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌లతో కూడిన మంత్రుల బృందం అధికారులతో కలిసి గురువారం విజయవాడ కలెక్టరేట్లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. బాధితులకు సహాయం అందించటంలో రెవిన్యూ, మున్సిపల్, గ్రామ సచివాలయ సిబ్బందిని ఉపయోగించాలని అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. ఏఏ వార్డుల్లో ఎంతమంది బాధితులు ఉన్నారో తెలుసుకుని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి సహాయం అందించాలని స్పష్టం చేసింది. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మున్సిపల్ పరిపాలనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని, శాసన సభ్యుడు బోండా ఉమా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిన వరద నీటిని పూర్తిగా తోడించాలి

- ఫైరింజన్లతో పారిశుధ్య పనులు ప్రారంభించాలి
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- అయోధ్యనగర్‌లో ముంపు ప్రాంతాల్లో పర్యటన



విజయవాడ(చైతన్యరథం): అయోధ్యనగర్ 32వ వార్డులో ముంపునకు గురైన ప్రాంతాల్లో హెూంమంత్రి వంగలపూడి అనిత గురువారం పర్యటించారు. ఈ ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న వరద నీరు, స్కూల్‌లో నిలిచిన నీటిపై ఐఏఎస్ అధికారి విజయరామరాజుతో చర్చించారు. వరద నీటిని గట్టుపై నుంచి తోడి వేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు. వార్డులో ఉన్న వరద నీరు సాయంత్రానికి క్లియర్ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫైర్ ఇంజన్ల ద్వారా ఇళ్లను శుభ్రం చేయించి పారిశుధ్య పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు అందుతున్న ఆహారం, తాగునీరు, పాలు, మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. శుక్రవారం నాటికి వార్డును సాధారణ స్థితికి తీసుకువస్తామని విజయరామరాజు మంత్రికి వివరించారు.

**అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**

కొండపల్లి పట్టణ పరిధిలోని శాంతినగర్, జగనన్న కాలనీలో బుడమేరు వరద బాధితులకు హజరత్ సయ్యద్ షా ఖకారి బాబా అస్థాన లంగర్ ఖానా నిత్యాన్నదాత అల్తాఫ్‌బాబా ఆధ్వర్యంలో గురువారం 3 వేల మందికి అన్నదానం చేశారు. ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన హెూంమంత్రి వంగలపూడి అనిత కార్యక్రమంలో స్వయంగా పాల్గొని అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులకు వేల మందికి రుచికరమైన ఆహారం అందిస్తుండటం అభినందనీయమని అల్తాఫ్ బాబా సేవలను ప్రశంసించారు. మునుపెన్నడూ లేని విధంగా బుడమేరు, కృష్ణానది వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని, బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్‌బాబా కుటుంబసభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్న పవన్ కళ్యాణ్

- జ్వరంతోనే వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ గురువారం ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, తాగునీటికి సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్‌కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి వైద్యుల సూచనలు తీసుకుంటున్నారు. ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.

## వరద బాధిత కుటుంబాలకు..

# నేటి నుంచి నిత్యావసర సరుకులు

- సుమారు 2లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ
- ముంపు బాధితులందరికీ అందిస్తాం
- రేషన్ కార్డు లేకుంటే ఆధార్ నమోదు ద్వారా పంపిణీ
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): విజయవాడలో వరద ముంపునకు గురైన బాధితులందరికీ పౌర సరఫరాలు, మార్కెటింగ్ శాఖల ద్వారా శుక్రవారం ఉదయం నుంచీ నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. గురువారం విజయవాడ కలెక్టరేట్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అయితే బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసి సహాయ చర్యలు కొనసాగిస్తోందని మంత్రి మనోహర్ పేర్కొన్నారు.

శుక్రవారం ఉదయం 10గం.ల నుండి విజయవాడలోని 179 వార్డు సచివాలయలు, రూరల్‌లోని 3 గ్రామ సచివాలయాల పరిధిలో వరద బాధితులకు 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంట నూనె, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి పాయలు, 2 కిలోల బంగాళా దుంపలను రెండు సంచుల్లో వేసి పంపిణీ చేస్తామన్నారు. ముందుగా ఎక్కువ ముంపునకు గురైన ప్రాంతాల్లో పంపిణీని చేపట్టి, తరువాత మిగిలిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేస్తామన్నారు. ఈ పోస్ మిషన్లో లబ్ధిదారుల వివరాలను నమోదు చేసి పంపిణీ చేస్తామన్నారు. ఒక్క రోజులోనే నిత్యావసర సరుకుల పంపిణీని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

ఇప్పటికే సుమారు 2 లక్షల మంది బాధితులను గుర్తించామని మంత్రి మనోహర్ వెల్లడించారు. వరద ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందిస్తామని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డు నమోదు ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు.

**విజయవాడలో 12 ప్రాంతాల్లో గ్యాస్ సర్వీసు కేంద్రాలు**

వరదలకు దెబ్బతిన్న బాధితులకు గ్యాస్ స్టవ్ మరమ్మత్తుకు సంబంధించిన ఉచిత సేవలు అందించేందుకు బిపిసిఎల్, హెచ్పిసిఎల్, ఐఓసి కంపెనీల ఆధ్వర్యంలో 12 ప్రాంతాల్లో ఉచితసర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని మంత్రి మనోహర్ చెప్పారు.

## ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం రూ.5 లక్షల విరాళం



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఐఏఎస్ అధికారుల భార్యలసంఘం (IASOWA) ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల చెక్కును విజయవాడ కలెక్టరేట్‌వద్ద రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. సంఘం అధ్యక్షురాలు, సీఎస్ సతీమణి రేష్మ ప్రసాద్ తోపాటు పద్మ వల్లి, ప్రదా భాస్కర్, తదితరులు సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా 5 లక్షల రూపాయలను అందించడం పట్ల రాష్ట్ర ప్రజలందరి తరపున ఆ సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో సర్వేపల్లికి ఘనంగా నివాళులు

అమరావతి(చైతన్యరథం): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నేతలు ఘన నివాళులు అర్పించారు. పిల్లలకు అక్షరాలు నేర్పడంలో, ఆదర్శాలు నింపడంలో గురువుల పాత్ర కీలకమన్నారు.. సమాజానికి ఉత్తమ పౌరులను అందించేది గురువులేనన్నారు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి అని ఆయన సేవలను కొనియాడారు. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి లాంటి ఉన్నత పదవులను స్వీకరించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ ప్రపంచంలో గురువే సమస్తమని, విద్యాబుద్ధులు నేర్పి, విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడే గురువులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు.

విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థానాలను అధిరోహించడమే అసలైన గురుదక్షిణ అన్నారు. అటువంటి జ్ఞానం గురువులే విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్ రామకృష్ణ, పార్టీ నాయకులు మన్నవ సుబ్బారావు, ఏ.వీ రమణ, పర్చూరి కృష్ణ, హాజీ హసన్ భాష, శంకర్ నాయుడు, బుచ్చి రాంప్రసాద్, ధారపనేని నరేంద్రబాబు, చెన్నుపాటి గాంధీ, చప్పిడి రాజశేఖర్, యామినితో పాటు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్నూల్లో అత్యాధునిక క్రీడా సౌకర్యాలు కల్పించండి

**- కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియాను కోరిన మంత్రి టీజీ భరత్**



ఢిల్లీ: కర్నూల్లో అత్యాధునిక క్రీడా సౌకర్యాలు కల్పించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భరత్ గురువారం కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. కర్నూల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాన్ని నిర్మిం చి, అత్యుత్తమమైన కోచ్‌లను నియమిం చాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి రాజధాని అయిన కర్నూలులో క్రీడల అభివృద్ధికి అన్నిరకాల అవకాశం ఉందన్నారు. కర్నూలు నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నట్లు వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే దేశానికి ఎన్నో పతకాలు తీసుకొస్తారన్నారు.

## యువకుల కంటే ఉత్సాహంగా పనిచేస్తున్నారు

**- సీఎం చంద్రబాబుపై చినజీయర్ ప్రశంసలు**

అమరావతి(చైతన్యరథం): గత నాలుగు రోజులుగా వరద సహాయక చర్యల్లో నిర్విరామంగా పాల్గొంటున్న సీఎం చంద్రబాబుపై త్రిదండి రామానుజ చిన్న జీయర్‌స్వామి ప్రశంసలు కురిపించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్న తీరును అభినందించారు. వరద బాధితుల కోసం చంద్రబాబు చేపడుతున్న సహాయక చర్యలు, అర్ధరాత్రి వేళ కూడా ముంపు ప్రాంతాల్లో తిరిగే ఆయన ఓపిక తమకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు యువకుల కంటే ఉత్సాహంగా పనిచేస్తున్నారని కొనియాడారు. సమయాన్ని వృర్థం చేయకుండా, అనేక సహాయక చర్యలు చేపడుతూ ప్రజలకు ఆపన్నహస్తం అందిస్తుండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఆయన మరింత ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు చేయగలిగే శక్తి భగవంతుడు ఇవ్వాలని కోరుకుంటున్నాం.గతంలో విశాఖపట్నంలో హుద్ హుద్ తుపాను తీవ్రప్రభావం చూపినప్పుడు,ఎంత శీఘ్రగతిన పునరుద్ధరణ చేశారో,ఈసారి విజయవాడ పరిసరప్రాంతాలను కూడా అంతవేగంగా పునరుద్ధరిస్తున్నారని చిన్నజీయర్‌స్వామి వివరించారు.

# వరద బాధితులను కేంద్రం ఆదుకుంటుంది

- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ భరోసా
- జక్కంపూడి కాలనీలో పవర్ బోట్లలో పర్యటన
- గంటకు పైగా వరదనీటిలో స్వయంగా పరిశీలన
- సమస్యలను వివరించిన మంత్రి నారా లోకేష్
- వెంట పాల్గొన్న పురందేశ్వరి, పెమ్మసాని, కేశినేని
- వారంరోజుల్లో సాధారణ స్థితికి తెస్తామని ఎంపీ వెల్లడి

విజయవాడ(చైతన్యరథం): వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ భరోసా ఇచ్చారు. వరద ప్రాంతాలను పరిశీలించడానికి వచ్చిన ఆయన గురువారం విజయవాడలో పర్యటించారు. ఆయన వెంట మంత్రి నారా లోకేష్‌తో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా చను మోలు వెంకట్రావు బ్రిడ్జి దగ్గర వారికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. అనంతరం వారితో పాటు పవర్ బోట్లలో జక్కంపూడి కాలనీ ముంపు ప్రాంతాలను పరిశీలించారు. వరద నీటిలో దిగి బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. దాదాపు గంటన్నరకు పైగా వరద నీటిలోనే నడుస్తూ పరిస్థితిని వీక్షించారు. ఈ సందర్భంగా బాధితులతో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం కూడా బాధితులను ఆదుకుంటుందని చెప్పారు. శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు బాధితుల సమస్యలను మంత్రి నారా లోకేష్ వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ జక్కంపూడి కాలనీలో సహాయక చర్యలను తెలిపారు. బుడమేరు వాగు వల్ల ఏర్పడిన వరద ముంపులో చిక్కుకున్న జక్కంపూడి కాలనీతో పాటు నగరంలో ముంపు ప్రాంతాలను వారంరోజుల్లో సాధారణ స్థితికి తీసుకువస్తామని వెల్లడించారు. జక్కంపూడి కాలనీలో కరెంట్ లేకపోవటంతో ప్రజలు రాత్రి సమయంలో ఇబ్బంది పడకుండా సోలార్ లైట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరద తగ్గిన వెంటనే పారిశుద్ధ్య పనులు ప్రారంభించటంతో పాటు మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు.



## మృతి చెందిన విద్యుత్ లైన్ మెన్ కుటుంబానికి మంత్రి ఆర్థిక సాయం

**రూ.32.25 లక్షల పరిహారం అందజేత**



మైలవరం (చైతన్యరథం): కృష్ణానది వరదలో ఇటీవల కిలేశపురంలో విధినిర్వహణలో ప్రమాదవశాత్తు మృతిచెందిన ఇబ్రహీంపట్నం విద్యుత్ లైన్‌మెన్ వజ్రాల కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను గురువారం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పరామర్శించారు. ఇబ్రహీంపట్నంలోని బాధితుడి ఇంటికి వెళ్లిన గొట్టిపాటి కుటుంబసభ్యులను ఓదార్చి... రూ. 32.25 లక్షల పరిహారం చెక్కును మృతుడి భార్యకు అందజేశారు. భర్త ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాన్ని, డిగ్రీ వరకు ఇద్దరు పిల్లల చదువులకు సంబంధించిన ఆర్థికచేయూత ఉత్తర్వులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, స్థానిక టీడీపీఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్, జనసేన ఇన్‌ఛార్జ్ అక్కల రామ్మోహన్‌రావు, కొండ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు కళాశాలలో రహస్య కెమెరాల్లేవు: ఐజీ స్పష్టీకరణ

విజయవాడ: గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల హాస్టళ్లలో రహస్య కెమెరాలు లేవని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. బాలికల హాస్టల్ స్నానాల గదుల్లో రహస్య కెమెరాలు ఉన్నాయంటూ ఇటీవల విద్యార్థులు ఆందోళను దిగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం లోతుగా విచారణ జరిపించింది. ఇందుకు సంబంధించి ఐజీ అశోక్ కుమార్ గురువారం మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో రహస్య కెమెరాలేమీ దొరకలేదని వెల్లడించారు. విద్యార్థులు,తల్లిదండ్రుల అనుమాలను తీర్చామని చెప్పారు. కెమెరాలు, వీడియోలు చూసినట్లు ఎవరూ చెప్పలేదన్నారు. క్రిమినల్ కేసుల్లో తొలిసారి సీఈఆర్‌టీ సేవలు వినియోగించినట్లు తెలిపారు. ఢిల్లీకి చెందిన సీఈఆర్‌టీ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తోందన్నారు. కొందరి నుంచి ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ ఘటనపై ఎలాంటి ఆధారాలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. విద్యార్థుల భద్రపై కళాశాల యాజమాన్యానికి కొన్ని సూచనలు చేశామన్నారు.

కళాశాలలో నమోదైన కేసు దర్యాప్తును తనతో పాటు మరో ఇద్దరు ఐజీలు ఎం రవి ప్రకాష్(ఐజి సెల్), పీహెచ్డీ రామకృష్ణ, ఐ జి (పిఅండ్ఎల్) పర్యవేక్షిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా పోలీసుల విచారణ జరిగిందన్నారు. హాస్టల్ స్నానాల గదుల్లో కెమెరాలు ఏర్పాటు చేశారంటూ ఆరోపణలు వచ్చిన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేశాం. విద్యార్థులు, స్త్రీ శిశు సంక్షేమ, పోలీసు బృందాల సమక్షంలో హాస్టల్ స్నానాల గదుల్లో తనిఖీలు చేశాం. స్నానాల గదులు, షవర్లలో ఎటువంటి కెమెరాలు గుర్తించలేదు. విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది, ఉద్యోగులు అందరినీ నేరుగా విచారించాం. విచారణలో కెమెరాలు,కానీ ఆరోపిస్తున్న వీడియోలు కానీ ప్రత్యక్షంగా చూసినట్లు ఏ ఒక్కరు చెప్పలేదు. కెమెరాల ఏర్పాటు, వీడియోలు అంశం ఎవరో చెప్తేనే తమకు తెలిసిందనే అందరూ విచారణలో చెప్పారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల ఫోన్లు, ల్యాప్ ట్యాప్ లను స్వాధీనం చేసుకున్నాం. మేము స్వాధీనం చేసుకున్న 14 ఫోన్లు, 6 ల్యాప్ ట్యాప్లు, ఒక ట్యాబ్ ను సీఈఆర్‌టీ బృంద సభ్యులకు అప్పగించాం. విద్యార్థులు ఎవరు భయపడనవసరం లేదు. నేరుగా చేసిన దర్యాప్తులో ఎటువంటి స్పై కెమెరాలు లభ్యం కాలేదు. ఢిల్లీ సంస్థ సీఈఆర్‌టీ టెక్నికల్ విచారణ జరుగుతోంది. మరో మూడు రోజుల్లో ఆ నివేదిక కూడా వస్తుంది. ఈ ఘటనపై ఏటువంటి ఆధారాలున్నా పోలీసుల దృష్టికి తేవచ్చు. విద్యార్థినీ, విద్యార్థులు వారి వద్ద ఏమైనా సాక్ష్యాలు ఉన్నా, సందేహాలు ఉన్నా అధికారులకు ఇవ్వవచ్చు, తెలియజేయవచ్చు అని ఐజీ అశోక్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు ముగ్గురు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. వారి వివరాలు.. ఈ.రమణమ్మ(సీఐ), ఫోన్ నెంబర్: 9866237061 కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ రాఘవేంద్రరావు, ఫోన్ నెంబర్: 9440796400, లతా కుమారి(డీఎస్పీ) ఫోన్ నెంబర్: 9440796508.

## నేటి నుండి వార్డు సచివాలయానికో ఉచిత వైద్య శిబిరం

- ఇంటింటికీ అత్యవసర మందుల కిట్ల పంపిణీకి చర్యలు
- కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల పీహెచ్సీల డాక్టర్లకు అదనంగా 238 మంది డాక్టర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలకు వైద్య,ఆరోగ్య శాఖ సర్వసన్నద్ధం

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ నగరంలోని వరద ప్రభావిత 32 డివిజన్ల పరిధిలో ఈనెల 6నుండి వార్డు సచివాలయానికో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. సమీప గ్రామాలైన జక్కంపూడి, అంబాపురం, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి సచివాలయాల పరిధిలో కూడా ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఇందుకోసం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(యుపీహెచ్‌సీ) గురువారం రాత్రికల్లా వాహనాల ద్వారా మందుల బాక్సుల్ని చేరవేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. యుపిహెచ్‌సిల నుండి ఆయా వార్డు సచివాలయాల ఎఎన్‌ఎంలు మందుల్ని తీసుకుని వైద్య శిబిరాలకు అందజేస్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటుపై గురువారం శాఖాపరంగా సమీక్షించారు. ఉచిత వైద్య శిబిరాల్లో సేవలందించేందుకు కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్‌సీ) పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్లతో పాటు

ఏలూరు జిల్లాలోని అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఆశ్రమ్) ఆసుపత్రి నుండి 35 మంది, గుంటూరు జిల్లాలోని కాటూరి మెడికల్ కాలేజీ నుండి 41 మంది, ఎన్నారై ఆసుపత్రి నుండి 30 మంది, విజయవాడలోని పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజీ నుండి 30 మంది, నిమ్రా మెడికల్ కాలేజీ నుండి 30 మంది, జిజిహెచ్ గుంటూరు నుండి 32 మంది, జిజిహెచ్ విజయవాడ నుండి 30 మంది, జిజిహెచ్ మచిలీపట్నం నుండి 10 మంది డాక్టర్లను ఆగమేఘాల మీద నియమిస్తూ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సి.హరికిరణ్ ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్లకు సహాయకులుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను నియమించారు. వార్డుల వారీగా ఉచిత వైద్య శిబిరాలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయపర్చేందుకు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన రాష్ట్ర స్థాయి అధికారుల్ని ఇప్పటికే నియమించారు. హెలికాప్టర్ ద్వారా, అలాగే ఇతర మార్గాల ద్వారా దాదాపు 75 వేల అత్యవసర మందుల కిట్లను ఇప్పటికే గమ్య స్థానాలకు అధికారులు చేరవేశారు.

### ప్రత్యేక వైద్య శిబిరాల్లో 41371 మందికి వైద్య సేవలు

వరద ముంపు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అప్రమత్తమైన వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక వైద్య శిబిరాల్ని ఈనెల 2 నుండి అందుబాటులోకి తెచ్చింది. 108 వైద్య శిబిరాల్ని నిర్వహించింది. 32 డివిజన్లలో ఈ నెల 2న ప్రారంభమైన ప్రత్యేక వైద్య శిబిరాల్లో మొత్తం 41371 మందికి వైద్య సేవలందించగా, గురువారం ఒక్కరోజే దాదాపు 12727 మందికి సేవలందించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు అనుకొని ఉన్న ప్రాంతాల్లో ఇప్పటి వరకు 50కి పైగా వైద్య శిబిరాల్ని ఏర్పాటు చేయడంతో పాటు, 104 వాహనాల ద్వారా మందుల్ని అందుబాటులో ఉంచి వైద్యులు, సిబ్బంది వైద్య సేవల్ని అందజేస్తూ వస్తున్నారు. ఈనెల 10 వరకూ కొనసాగే ఈ ప్రత్యేక వైద్య శిబిరాలకు ఇతర జిల్లాల నుండి కూడా వైద్యుల్ని వైద్య ఆరోగ్య శాఖ రప్పించింది. భారీ వరదల నేపథ్యంలో పరిస్థితుల్ని పర్యవేక్షిస్తూ బాధితులకు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు గాను 32 వార్డులకు స్పెషలాఫీసర్లుగా ఐఏఎస్ అధికారుల్ని నియమించిన విషయం తెలిసిందే.

# జగన్‌రెడ్డి వినాశనం పర్యవసానం

## బుడమేరుకు గండ్లు.. నగర ప్రజలకు కడగండ్లు




- నాటి టీడీపీ ప్రభుత్వంలో డైవర్షన్ పనులకు రూ.464 కోట్లు
- రూ.150 కోట్లతో పనులను కూడా చేయించిన చంద్రబాబు
- వైసీపీ అధికారంలోకి వచ్చాక పనులను గాలికొదిలేసిన వైనం
- పట్టించుకోకపోగా మట్టి, ఇసుకను తవ్వేసుకుని వ్యాపారం
- కుచించుకుపోయి పిల్ల కాలువలా మారిన బుడమేరు వాగు
- ఫలితంగా విజయవాడ నగర ప్రజలను ముంచెత్తిన వరదనీరు
- ఆనక దొంగ ఓదార్పులు.. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు
- వరదల దగ్గర శవ రాజకీయాలపై తిట్టిపోస్తున్న బాధితులు
- పరామర్శకు వచ్చిన ఆ పార్టీ నేతలను తరిమికొడుతున్న వైనం
- ప్రాజెక్టుల నిర్వహణను వదిలేసి అనుచరులతో దోపిడీపై ఆగ్రహం
- ప్రకాశం బ్యారేజ్ నిర్వహణ గ్రీజుకూ రూపాయి విదల్చని ఫేక్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి వినాశనం ఫలితం నేడు విజయవాడ నగరానికి వరదలు ముంచెత్తి ప్రజల ప్రాణాలు తీసింది. కట్టుబట్టలతో రోడ్డున పడాల్సిన పరిస్థితులు దాపురించాయి. ఇంత విపత్తుకు ప్రధాన కారణం నాటి అరాచక పాలనే. చేసిందంతా చేసి నేడు మొసలికన్నీరు కారుస్తూ వరద బాధితులను పరామర్శించడానికి వచ్చి ఐదు నిమిషాలు షో చేసి విషం చిమ్మాలని కంకణం కట్టుకున్నాడు. శవరాజకీయాలను, కుటిల బుద్ధిని బయట పెట్టుకున్నారు. వరద బాధితులే ఆయనను తిట్టిపోశారంటే ఆయన అరాచక పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. బెజవాడ ప్రజల కన్నీటి ఘోషకు... ఇంతటి ఘోర విపత్తుకు బుడమేరు గండ్లే ప్రధాన కారణం కాగా అక్కడ గండ్లకు కారణమైన మైనింగ్ భకాసురులు వైసీపీలోనే ఉన్నారు. గత ప్రభుత్వ పాలనలో  బుడమేరు డైవర్షన్ పనులను గాలికొదిలేసిందే కాక మట్టి, ఇసుక దోపడీ చేయడం వల్లే వాగు కుచించుకుపోయి గండ్లు పడి నేడు బెజవాడ బలైందనేది వాస్తవం.

### బుడమేరు డైవర్షన పనులకు టీడీపీ బీజం.. రూ.464 కోట్లు కేటాయింపు

బుడమేరు విస్తరణకు దాని డైవర్షన్ పనులకు నాడు అధికారంలో ఉన్న టీడీపీ రూ.464 కోట్లు కేటాయిం చింది. దాదాపు రూ.150 కోట్లు పనులకు ఖర్చు పెట్టారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ బుడమేరు అభివృద్ధిని గాలికొదిలేసి పట్టించు కోకపోగా ఆ పార్టీ నేతలు భకాసురుల్లా బుడమేరుపై పడి మట్టి, ఇసుకను బొక్కారు. ఫలితంగా విస్తరణకు నోచుకోవా ల్సిన వాగు పిల్ల కాలువలా మారింది. దాని ఫలితమే బుడమేరు గండ్ల నుంచి విజయవాడ నగరానికి వరద పోటెత్తి ముంచింది. ఉపద్రవంలా వచ్చిన వరదకు ప్రజ లకు ఎటుపోవాలో అర్థం కాని పర్థితి నెలకొంది. ఆపద్బాంధవుడిలా ప్రజల కష్టాలు.. వరదలను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కలిగిన చంద్రబాబు స్పందిం చి నేరుగా రంగంలోకి దిగి యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. నేతలు,పార్టీ శ్రేణులతో ముమ్మర సహాయ చర్యలు  చేపట్టారు. వరద బాధితుల ఆకలిదప్పికలు తీర్చారు. 74 ఏళ్ల వయసులో కూడా జేసీబీ ఎక్కి నేను ఉన్నానంటూ భరోసా కల్పించారు. వారి కన్నీళ్లను తుడి చారు. అంతా అయ్యాక తగుదనమ్మా అంటూ వచ్చిన జగన్ వరద నీటిలో ఉన్న జనాలకు దాహం తీర్చేందు కు గుక్కెడు మంచినీళ్ల ప్యాకెట్లు కూడా ఇవ్వకపోగా విష ప్రచారానికి పూనుకున్నాడు. ఇక్కడెక్క డో ఉన్న చంద్రబాబు ఇంటి కోసం అక్కడెక్కడో గేట్లు ఎత్తారని విషప్రచారం చిమ్మ పోవ డంపై వరద బాధితులే భగ్గుమంటున్నారు.

### మొద్దు నిద్రలో జగన్ భక్త అధికారులు.. పరుగులు పెట్టించిన చంద్రబాబు

వైకాపా మత్తు వీడని అధికారులు కొంతమంది ఇంకా ఆ నిద్రమత్తులో ఉండటంతోనే విపత్తు ఉధృ తంగా ఉందని... అధికారులు ముందే మేల్కొని ఉంటే ఇంత అనర్థం జరిగేది కాదని అంటున్నారు. ముందే గండ్లను గుర్తించి పూడిస్తే బెజవాడపైకి బుడమేరు వరద పోటెత్తేది కాదని నగర వాసులు అంటున్నారు. ఇంత జరిగినా కొంతమంది అధికారులు వైసీపీ మత్తులోనే సహాయక చర్యలకు దూరంగా తమకు పట్టనట్లు ఉన్నారు. నేరుగా చంద్రబాబు రంగంలోకి దిగడంతో చర్యలు తప్పవన్న ఉద్దేశంతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని చెబుతున్నారు. చంద్రబాబు ట్రాక్టర్లు, బుల్డోజర్ ఎక్కి బాధితులకు భరోసా కల్పించి ఆదుకున్న దేవుడంటున్నారు.

అధికారులను పరుగులు పెట్టించి సాయం చేయడం వలనే బాధితుల ఆకలిదప్పికలు తీరాయని చెబుతున్నారు. బాధితులకు సాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటున్నారు. ఉత్తర కొరియాలో వరద సహాయక చర్యల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 30 మంది అధికారులను అక్కడ కిమ్ ఉరితీశాడని అలాంటి కఠిన చర్యలు ఉంటే తప్ప వైసీపీ నేతలకు కొమ్ము కాస్తు న్న అధికారులకు గుణపాఠం రాదని జనం చీకొడుతున్నారు.

### జగన్ అండ్ కోకు దోపీడీపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టులపై లేదు

జగన్‌రెడ్డి, ఆయన అనుచరులకు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రాజెక్టుల నిర్వహణపై లేదు. జగన్ రెడ్డి వైఫల్యం వలనే తన సొంత జిల్లాలో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజలు ప్రాణా లు కోల్పోయారు. పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకపోయి రైతులకు సాగునీరు అంద కున్నా పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు మండిపడుతున్నారు. నదులు, రిజర్వాయ ర్లలో ఉన్న ఇసుకను బొక్కి వందల కోట్లు వెనకేసుకున్న వైసీపీ నేతలు ఏనాడూ సాగునీటి ప్రాజెక్టులను, కాలువలను పట్టించుకోలేదు. దాంతోనే ఎక్కడికక్కడ వాగులు, కాలువలు, డ్రైన్‌లు కుచించుకుపోయి బుడమేరులా భయంకరమైన వరదలకు కారణం అవుతున్నాయని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధికారం చేపట్టిన కొత్త ప్రభుత్వం.. ప్రాజెక్టు ల పరిస్థితిపై అధ్యయనానికి రంగం సిద్ధం చేసింది. ప్రాజెక్టులు సక్రమంగా ఉండి రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందనేది జగన్‌రెడ్డి పూర్తిగా విస్మరిం చాడు. వాటిని గాలికొదిలేసి అనుచర గణం దోచుకునేందుకు సహకరించాడు. ఆ పర్య వసానమే నేడు విపత్తులకు కారణమని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### సాయం కోసం పిలుపునిచ్చిన చంద్రబాబు... వెల్లువెత్తిన విరాళాలు

వరద పోటెత్తి కన్నీరుమున్నీరు అవుతున్న జనాలను ఆదుకునేందుకు వెంటనే సహాయ చర్యలు చేపట్టేందు కు చంద్రబాబు చేయని ప్రయత్నం లేదు. కేంద్ర బృందాలను రంగంలోకి దింపడం, పడవలు, హెలి కాప్టర్లు, డ్రోన్లతో బాధితులను కాపాడటం, బాధితుల ఆకలి బాధలు తీర్చడానికి ఆహార పదార్థాలు అందిం చడం, వరద బాధితులను ఆదుకునేందుకు సహాయం కోరడంతో వందల మంది మానవత్వంతో స్పందించి తమ వంతుగా బాధితులకు ఆహార పదార్థాలు, విరి విగా విరాళాలు ఇస్తున్నారు. పవన్ కళ్యాణ్, నారా భువనేశ్వరి, ఎన్టీఆర్, ఈనాడు సంస్థలతో పాటు అనేక మంది ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముఖ్య మంత్రి సహాయనిధికి తమ విరాళాలను అందించి మానవత్వం చాటుకున్నారు. చంద్రబాబు పిలుపునకు ప్రజల్లో వచ్చిన స్పందనతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# విరాళాలు ఇద్దాం.. సహాయక చర్యల్లో పాల్గొందాం

- వరద బాధితులకు ఉపశమనం కలిగిద్దాం
- పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపు



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ప్రళయం సంభవించింది.. వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..విరివిగా విరాళాలు అందజేసి సహాయక చర్యల్లో పాల్గొనాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులు, ప్రజలకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కనకదుర్గమ్మ నెలవైన బెజవాడపై ఒక్కసారిగా బుడమేరు రూపంలో జల ప్రళయం విరుచుకుపడింది. ఒక్క విజయవాడ నగరంలోనే మూడోవంతు జనాభా వరదలతో ఇబ్బందులు పడుతున్నారు. అటు ఉమ్మడి గుంటూరు జిల్లా కూడా పాక్షికంగా ప్రభావితమైంది. మన పార్టీ కుటుంబసభ్యులు పెద్దసంఖ్యలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఈ వరద బాధిత ప్రాంతాల్లో సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అలుపెరగని పాలనా దక్షత, మంత్రి లోకేష్ మార్గదర్శనం, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అందరూ పెద్దఎత్తున సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా బాధితులకు త్వరగా ఉపశమనం కలిగించడమే అందరి ప్రధాన లక్ష్యమన్నారు. ఒకవైపు మానవశ్రమ, మరోవైపు ఆర్థిక వనరులను సమకూర్చడం ముఖ్యం. ఈ క్రమంలో ఇబ్బందులకు గురైన ప్రజలను ఆదుకునేందుకు మన వంతుగా ఆదుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. ఎవరికి తోచినంత వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇవ్వాల్సిం దిగా విజ్ఞప్తి చేశారు. విరాళంగా ఇచ్చిన ప్రతి పైసాకు లెక్క ఉంటుంది. జవాబుదారీతనా నికి చంద్రబాబు ప్రభుత్వం పెట్టింది పేరు. మీరు ఇచ్చిన విరాళానికి కచ్చితంగా ఒక సార్ధకత ఉంటుందని సూచించారు. విరివిగా ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు ఇచ్చి మన ప్రభుత్వం చేపట్టే వరద సహాయ చర్యల్లో మనం ఒక చెయ్యి వేద్దామని పిలుపునిచ్చారు.

# వరద బాధితులకు మంత్రి గొట్టిపాటి రూ. కోటి ప్రత్యక్ష సాయం

- నాలుగు రోజులుగా లక్షకు పైగా ఆహార ప్యాకెట్లు, లక్షన్నర తాగునీటి బాటిళ్లు, 90 వేలకు పైగా పాల ప్యాకెట్లు పంపిణీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ తన ఉదార స్వభావాన్ని చాటుకు న్నారు.భారీ వరదల కారణంగా ఇబ్బం ది పడుతున్న ప్రజలకు తన వంతు సహాయం అందించారు. విజ యవాడ నగరం, బాపట్ల జిల్లా రేపల్లె ప్రాంతాల్లో సాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం సుమారు కోటి రూపాయలకు పైగా ప్రత్యక్ష సాయాన్ని అందించారు. వరద బాధితుల అండగా నిలబడేందుకు తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అద్దంకి నియోజకవర్గం నుంచి ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, పాలు అందించారు. తొలి రోజు సుమారు 40 వేలకు పైగా ఆహార ప్యాకెట్లును విజయవాడలోని సింగ్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ప్రతీ ఆహార ప్యాకెట్‌తో పాటు వాటర్ బాటిల్ కూడా ఉంచారు. అంతేగాక అదే రోజు మరో 25 వేల వాటర్ బాటిళ్లను బాధితుల కోసం పంపించారు. రెండో రోజూ కూడా అరవై వేల ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను విజయవాడలోని రాజరాజేశ్వరి నగర్, సింగ్ నగర్ ప్రాంతాలతో పాటు సొంత జిల్లా బాపట్లలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు పంపిణీ చేశారు. మూడో రోజు వరదల్లో చిక్కుకున్న చిన్నపిల్లలు, వృద్ధుల కోసం 15 వేల పాల ప్యాకెట్లు, 30 వేల వాటర్ బాటిళ్లను సేకరించి విజయవాడలోని ఓల్డ్ రాజరాజేశ్వరి పేటకు పంపించారు. అంతేగాకుండా బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలకు కూడా పాల ప్యాకెట్లతో పాటు వాటర్ బాటిళ్లను అందించారు. నాలుగో రోజు గొల్లపూడి, సింగ్ నగర్, వైఎస్ఆర్ కాలనీలోని వరద బాధితులకు పాల ప్యాకెట్లతో పాటు, మంచి నీటి బాటిళ్లను అందించారు. మొత్తంగా గడిచిన నాలుగు రోజులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరద బాధితుల కోసం కోటి రూపాయిల మేర తక్షణ సాయాన్ని అందించారు. విజయవాడ, బాపట్లలోని వివిధ ప్రాంతాల్లో వరద బాధితులకు తాను చేయదగిన సాయం అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒకవైపు బాపట్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూనే తన అనుచరులతో సాయంతో బాధితులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు, పాలు అందించగలిగినట్లు పేర్కొన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు దాతలు, కంపెనీలు ముందుకు రావాలని కోరారు.

# జోరుగా పారిశుద్ధ్య పనులు

- పర్యవేక్షించిన మంత్రులు నారాయణ, సవిత
- నేటి నుండి నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తామని వెల్లడి
- వించిపేట ఉర్దూ పాఠశాలను శుభ్రం చేసిన వైనం





విజయవాడ (చైతన్యరథం): వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు శుక్రవారం నుంచి నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు మంత్రులు నారాయణ, సవిత వెల్లడించారు. గురువారం నగరంలోని 54 డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్, వించి పేట, ఈఫెన్ వారి స్ట్రీట్‌లో పర్యటించారు. ముందుగా వించి పేటలో ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మంత్రులు సందర్శించారు. పాఠశాల శుభ్రం చేసే పనులను పర్యవేక్షించారు. అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కూడా పరిశీలించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్, ఈఫెన్ వారి స్ట్రీట్ లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు నారాయణ, సవిత మాట్లాడారు. విజయవాడలో 200 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరదలచొచ్చాయని మంత్రి నారాయణ తెలిపారు. భారీ వరదల కారణంగా చాలా చోట్ల బోట్లు, ట్రాకర్లు కూడా బోల్తాపడిన ఘటనలు న్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కలెక్టరేట్‌లోనే ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. స్వయంగా ఆయన కూడా నగరంలో పర్యటిస్తున్నారన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు అందేలా మంత్రులందరినీ వరద ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం 80 శాతం ప్రాంతాలు వరద ముంపు నుంచి బయటపడ్డాయన్నారు. మరో 20 శాతం ప్రాంతాల్లో నీరు ఇంకా ఉందని, రేపో మాపో ఆ ప్రాంతాలు కూడా ముంపు నుంచి బయటపడతాయన్నారు. వరద నీరు తగ్గినా ఇప్పటికీ వరద బాధితులకు పాలు, పండ్లు, ఆహార పొట్లాలు, నీరు అందిస్తున్నామన్నారు. బుధవారం ఒక్కరోజే వరద ప్రాంతాల్లో 26 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8 లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. అదే స్థాయిలో గురువారం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. వరద కష్టాల నుంచి ప్రజలు గట్టెక్కే వరకు ఈ సరఫరా కొనసాగిస్తామన్నారు. శుక్రవారం నుంచి బియ్యం సహా పలు నిత్యావసరలు సరకులు పంపిణీ చేయనున్నట్లు నారాయణ తెలిపారు.

**10 వేల మందితో పారిశుద్ధ్య పనులు: మంత్రి సవిత**

విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద తగ్గుముఖం పట్టడంతో, పారిశుధ్యం మెరుగుకోసం ఇతర జిల్లాలకు చెందిన 10 వేల మంది పారిశుధ్య కార్మికులను వినియోగిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇతర మున్సిపాల్టీలకు చెందిన కమిషనర్లకు కూడా డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారన్నారు. రాత్రి పగలు తేడాలేకుండా ప్రజలందరికీ అన్ని సౌకర్యాలూ అందిస్తున్నామన్నారు. ప్రతి సచివాయం పరిధిలోనూ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇతర జిల్లాలకు చెందిన మున్సిపల్ కమిషనర్లను నియమించి, పారిశుధ్య పనులు పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. జరిగిన విపత్తు నుంచి ప్రజలు కోలుకునేలా చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. గాంధీ బొమ్మ సెంటర్ రోడ్డు నిర్మాణానికి గత పాలనలో ఐదు పర్యాయాలు శంకుస్థాపన చేసి పట్టించుకోవడం మానేశారని మండిపడ్డారు.





**స్కూల్‌ను శుభ్రం చేసిన మంత్రులు**

వించి పేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణను మంత్రులు నారాయణ, సవిత ఫైర్ ఇంజన్ పైప్ తో శుభ్రం చేశారు. ఈఫెన్ వారి స్ట్రీట్ లో ఇళ్లకు వెళ్లి అక్కడి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత.. అదే వీధిలో చీపురుతో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరద బాధితులకు సేవలందించిన వారికి సన్మానం

అమరావతి (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు సేవలందించినవారికి మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం సన్మాన కార్య క్రమం జరిగింది. సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వరద బాధితులకు సేవలందించిన వారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సన్మానించారు. టీమ్ లీడర్, తెలుగు యువత స్టేట్ జనరల్ సెక్రటరీ అనిముని రవినాయుడు, గుంటూరు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షుడు వివిఎస్ఎన్ మల్లేశ్వరరావు(మల్లిబాబు), టీఎన్ఎస్ఎఫ్ గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు మన్నవ వంశీ కృష్ణ, తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు రాయపాటి సాయికృష్ణ, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నవ మోహన్ కృష్ణ, శెట్టిబలిజ స్టేట్ సాధికార కమిటీ కన్వీనర్ కురుపూడి సత్తిబాబు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శిఖా లోహిత్, తెలుగు యువత పార్లమెంట్ ప్రెసిడెంట్ రెడ్డి సూర్యచంద్ర, తెలుగు యువత స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అక్కల రిశ్వంత్ రాయ్ (రిషి), ఐ టీడీపీ పార్లమెంట్ ప్రెసిడెంట్ కొత్త నరేష్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము విజయవాడలోని 38, 44 డివిజన్లలో సేవలందించినట్లు తెలిపారు. దాదాపు 500 మంది ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పారు. 5 వేల మందికి భోజనాలు, ఆటో నిండా అరటిపళ్లు అందించినట్లు వివరించారు.

ఇంకా ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపాటి అమృతరావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుంచకర్ల ధర్మతేజ, జాతీయ కార్యాలయ ఆహ్వాన కమిటీ ఛైర్మన్ హాజీ షేక్ హసన్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## వరద భాదితులకు లక్ష వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన మన్నవ మోహన కృష్ణ

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ గురువారం విజయవాడ లోని వివిధ ముంపు ప్రాంతాలలో పర్యటించి వరదబాధితులకు లక్ష వాటర్ బాటిల్స్ అందజేశారు. భయపడాల్సిన అవసరం లేదు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ప్రభుత్వ యంత్రాంగం, పార్టీ యంత్రాంగం, మేమంతా అండగా ఉంటామని వరద బాధితులకు మన్నవ మోహన కృష్ణ భరోసా ఇచ్చారు.

# బుడమేరు పనులు ఎందుకు ఆపారో జగన్‌రెడ్డి చెప్పాలి

- చంద్రబాబు నిధులు కేటాయిస్తే గత ప్రభుత్వం నిలిపివేసింది
- వైసీపీ నేతల మట్టి దోపిడీ వల్లనే గండ్లు పడ్డాయి
- వారి మూర్ఖపు నిర్ణయాల వల్లనే నేడు విజయవాడకు వరద
- జగన్ పనికిమాలిన పనులే బెజవాడ వాసుల వ్యథకు కారణం
- ఐదు నిమిషాలు పరామర్శకు వచ్చి విష ప్రచారం చేస్తున్నారు
- ప్రకాశం బ్యారేజ్‌కు గ్రీజు పెట్టేందుకు ఒక్క రూపాయి ఇవ్వలేదు
- కష్టాల్లో ఉన్న ప్రజల కోసం రేయింబవళ్లు చంద్రబాబు శ్రమిస్తున్నారు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మంగళగిరి(చైతన్యరథం): జనం ప్రాణాలు పోయినా నాడు హెలికాప్టర్లలో ఏరియల్ సర్వే లు చేసిన జగన్‌రెడ్డి నేడు వికటాట్ట హాసంతో విషం చిమ్ముతూ కష్టాల్లో ఉన్న ప్రజల కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబు, ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రకాశం బ్యారేజ్‌కు ఎన్నడూ లేని విధంగా వరద పోటెత్తితే స్వయంగా సీఎం చంద్రబాబే రంగంలోకి దిగి బాధితుల కోసం యంత్రాంగాన్ని పరిగెత్తించి ధైర్యం చెప్పారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రే రంగంలో ఉంటే జగన్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మొసలి కన్నీరు కారుస్తూ ఐదు నిమిషాలు ఓదార్పు కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై విషం చిమ్మడం సిగ్గుచేటనిఇ మండిపడ్డారు. నాడే బుడమేరు నుంచి 37,555 క్యూసెక్కుల వరద నీటిని కృష్ణా నదికి తరలించడానికి రూ.464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టారు. దాదాపు 150 కోట్లు ఖర్చు పెట్టారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో పనులను నిలిపేశాడు. ఈ ముంపునకు జగన్‌నే ప్రధాన కారణం. బుడమేరు డైవర్ట్ ఛానల్ పనులను ఎందుకు ఆపారో వరద బాధితులకు జగన్‌రెడ్డే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

**మూర్ఖపు నిర్ణయాల వల్లే విజయవాడ వరదమయం**

జగన్ రెడ్డి తప్పుడు, అహంకారపూరిత, మూర్ఖపు, రివర్స్ టెండరింగ్ నిర్ణయాల వలనే నేడు బుడమేరు నుంచి విజయవాడకు వరద పోటెత్తింది. జగన్ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఇంతటి వ్యథ మిగిలింది. చంద్రబాబు ఇచ్చిన డబ్బులను ఖర్చు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. బుడమేరు వరద వల్ల లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోవడమే కాకుండా లక్షలాది మంది ప్రజలు రోడ్డున పడ్డారు. అయినా ప్రజలకు సాయం చేయకపోగా విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రకాశం బ్యారేజ్ వద్దకు కొట్టుకు వచ్చి ఢీకొట్టి న బోట్లకు వైసీపీ రంగులు కనిపిస్తున్నాయి. వాటిని తీయడానికి నేడు వందల మంది పనిచేయాల్సి వస్తోంది. గతంలో వైసీపీ హయాంలో పులిచింతల గేటు కొట్టుకుపోతే అది పెట్టడానికి గత ప్రభుత్వానికి నాలుగైదేళ్లు పట్టింది. గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోతే పట్టిం చుకోలేదు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలు పోతే పట్టించుకోలేదు. పూండా రిజర్వాయర్ కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. వైసీపీ నేతల ఇసుక దోపిడీనే ఈ అనర్థాలకు కారణమని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తా ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిందని సిగ్గుగా ఉంది. వెలగలేరు గేట్లు ఎత్తి పారిపోయారని చెప్పడం గడ్డితినేవారు మాట్లాడే మాటలే.. ప్రజలు కష్టాల్లో ఉంటే పైశాచిక ఆనందం, వికటాట్ట హాసాలతో కుట్ర చేస్తావా జగన్ రెడ్డి? అని ధ్వజమెత్తారు. ఇంత పెద్దఎత్తున వరద వస్తే కష్టాల్లో ఉన్న ప్రజలకు అర్ధరాత్రి అపరాత్రి అని చూడకుండా వయసును లెక్కచేయకుండా ప్రజల కోసం



పనిచేస్తుంటే.. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా విమర్శిస్తారా అని మండిపడ్డారు.

**వైసీపీ నేతలను వరద బాధితులే తరిమికొడుతున్నారు**

వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు పరామర్శకు వెళుతుంటే వరద బాధితులే తరిమి కొడు తున్నారు. స్వయంగా బాధితులే ప్రభుత్వం తమను అన్ని విధాలా ఆదుకుంటుందని చెబుతు న్నారు. వరద బాధితుల మాటలకు సమాధానం చెప్పలేక జగన్‌రెడ్డి తెల్లమొఖం వేసుకు వెళ్లాడు. గోదావరికి వరదలు వస్తే కచ్చులూరు బోటు ప్రమాదంలో 55 మంది చనిపోతే ఇంట్లో నుంచి బయటకు రాకుండా పరదాలు కట్టుకుని హెలికాప్టర్‌లో తిరిగిన జగన్ మళ్లీ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2022లో గోదావరికి వరదలు వస్తే పక్క రాష్ట్రాలో ఇచ్చిన వరద సాయం కూడా చేయకపోగా తాడేపల్లి కొంపలో ఉండి వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించిన జగన్‌రెడ్డి నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆయన పైశా చికానికి నిదర్శనమన్నారు. చీకటిని లెక్క చేయకుండా మంత్రులందరూ బాధ్యతగా తీసుకు ని బుడమేరుకు పడిన గండ్లు పూడ్చారు. అయినా ఇంగిత జ్ఞానం లేకుండా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. నేడు ఐవీఆర్‌ఎస్‌తో ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని ఏ విధంగా ప్రజలకు ప్రజలకు సాయం చేయాలో చంద్రబాబుతో పాటు యంత్రాంగం పరుగె డుతుంటే విషం చిమ్మే కార్యక్రమం చేస్తారా? అని ప్రశ్నించారు. ఎన్నడూ లేని విధంగా నేడు 18 టన్నుల బోట్లు వచ్చి బ్యారేజ్‌ను గుద్దుకున్నాయంటే సిగ్గుపడాలని హితవుపలికారు.

**మట్టి మాఫియా పర్యవసానమే వరద పోటుకు కారణం**

ప్రకాశం బ్యారేజ్ మరమ్మతులకు రెండు కోట్లు ఇవ్వమంటే ఐదేళ్లు పట్టించుకోలేదు. కనీసం గ్రీజు కూడా పెట్టలేదు. బుడమేరులో ఎక్కడైనా గండ్లు పూడ్చారా? బుడమేరు కట్టల మట్టి దోచుకుపోయారు.. పనిచేసే అధికారులు పోలీసు కేసులు పెడితే వారిని తీసుకెళ్లి నల్ల మలకు బదిలీ చేశారు. ఐదేళ్ల మీ పాలనలో ఉన్న మంత్రులు పోలవరం కాలవలపై మట్టి, బుడమేరు కాలువలపై మట్టిని తవ్వకుపోయారు. జగన్ పాలనలో మట్టి దోపిడీ పర్యావ సానమే నేడు బుడమేరు వరద పోటెత్తడానికి కారణం. టీడీపీ హయాంలో కట్టిన బ్రిడ్జిల వద్ద అప్రోచ్ రోడ్లు నిర్మించడానికి కూడా జగన్‌కు చేతులు రాలేదు. అప్రోచ్ రోడ్లు వేస్తే కౌవులూరు, కొండపల్లి ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉండేది కానీ పట్టించుకోలేదు. ముత్యాలంపాడు వద్ద పాత బ్రిడ్జి కొట్టుకుపోయింది. బుడమేరు పరిధిలో జగనన్న కాలనీ లపై 15 అడుగుల్లో నీళ్లు పారాయి. వైసీపీ నేతల అనుచరులు బుడమేరు పరిధిలో ఆక్రమ ణలు చేసి ఇళ్లు కట్టుకుని అమ్మేయడం వల్లనే నేడు ముంపునకు కారణమైందని తెలిపారు. విజయవాడ కరకట్ట గోడలు చంద్రబాబు హయాంలోనే 2.3 కిలోమీటర్లకు వందల కోట్లు ఖర్చు పెట్టాం. టీడీపీ నాయకులు ధర్నాలు చేస్తేనే తరువాత వచ్చిన వైసీపీ మిగిలిన పనులు పూర్తి చేశారు. రిటైనింగ్ వాల్ కోసం చంద్రబాబు పోరాటం చేసి నిర్మాణం చేయిస్తే.. దాని దగ్గరకు వెళ్లి ముద్దులు పెట్టడం కంటే దరిద్రం ఇంకొకటి లేదని హితవుపలికారు. బుడమే రు వరద బాధితులకు, రైతాంగానికి జగన్‌రెడ్డి క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆనా టి పాలనను గుర్తుకు తెచ్చుకుని సిగ్గుతో ముక్కును నేలకు రాయాలి. జగన్‌తో అంటకాగిన అధికారులు ఇంకా మారలేదు. ఇంకా ఆయన కుట్రలు కుతంత్రాల్లో భాగమైతే అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ముంబాయి సినీనటి విషయాన్ని డైవర్ట్ చేయడానికే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీపై విషం చిమ్మారని వ్యాఖ్యానించారు.

# నీది నోరా తాటిమట్టా.. ఖబడ్దార్ రోజా

- ❑ చంద్రబాబు, లోకేష్‌లపై కారుకూతలు కూస్తే జాగ్రత్త
- ❑ వరదలు వస్తే గొడుగులు పట్టుకుని రీల్స్ చేయడం కాదు
- ❑ బాధితులకు ఒక్క బిస్కెట్ ప్యాకెట్ కూడా ఇవ్వకుండా విమర్శలా?
- ❑ మీ దందాలు...దోపిడీలకు ప్రజల ప్రాణాలే గాలిలో కలిశాయి
- ❑ దోచుకుని చెన్నైలో కులుకుతూ సిగ్గు లేకుండా మాట్లాడతావా?
- ❑ పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే ప్రజలే తరిమి తరిమికొడతారు
- ❑ జగన్‌రెడ్డి, రోజాపై ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): వరదల్లో ప్రజలు అల్లాడుతుంటే రాచ పీనుగుల పార్టీ వైసీపీ నేతలు బురద రాజకీయాలు చేస్తున్నారని.. ఇదే వైసీపీ సంస్కృతి అని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. గురువారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకురాలి తీరుపై ఘాటుగా స్పందిం చారు. విజయవాడ ఎందుకు మునిగిపోయిందో కూడా తెలియకుండా ఏదొకటి మాట్లాడి జగన్ లండన్ ఫ్లైట్ ఎక్కేయాలని చూడటం ప్రజలు గమనిస్తున్నారు.. జగన్ కలుపు మొక్క ల్లో ఒకరైన రోజా సిగ్గు లేకుండా చెన్నైలో కూర్చుకుని చంద్రబాబు, లోకేష్‌ల గురించి కారు కూతలు కూయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. నగరిని వదిలి యూరప్, చెన్నైలలో ఎంజాయ్ చేస్తూ అసలు కళ్లుండి మాట్లాదుతుందో, మతిపోయి మాట్లాడుతుందో అర్థం కావడం లేదు. కంటిమీద కునుకులేకుండా ప్రజలకు ఆహారం అందిస్తూ.. చిన్నపిల్లలు, గర్భిణులు, పెద్దల ను కాపాడుతూ.. పునరావాస కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ.. అధికారులను అప్రమ త్తం చేస్తూ.. నిరంతరం నారా లోకేష్, చంద్రబాబులు కష్టపడుతుంటే నీ కళ్లకు కనిపించడం లేదా రోజా? సిగ్గులేకుండా శవ రాజకీయాలు చేస్తారా? వరదల్లో మునిగిన ప్రజలే మిమ్మల్ని ఛీకొట్టినా బుద్ధి రాలేదా? అని మండిపడ్డారు.

***నీ దందాలు అందరికీ తెలుసు***

ఏపీఐఐసీ చైర్మన్‌గా కృష్ణపట్నం భూముల్లో రెండు వేలకు పైగా లావాదేవీలు జరిగితే నువ్వు ఎంత వాటా తీసుకున్నావో? ఏపీ టూరిజం మంత్రిగా నువ్వు ఎన్ని దందాలు చేశావో ప్రజ లందరికీ తెలుసు. సీఎంవోలో ఒక ప్రముఖ అధికారి మేనల్లుడిని అక్కున చేర్చుకుని అర్హత లేకపోయినా ఆర్టీసీలో పనిచేసే వ్యక్తిని రాయలసీమ డివిజనల్ మేనేజర్‌గా చేసి అతని ద్వారా తిరుమలలో దందాలు చేశావు. జగన్‌రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో మీ రెడ్డి ఎన్ని ఎకరాలు కబ్జా చేశారో..అతను మీ కోసం ఎన్ని గెస్ట్‌హౌస్‌లు కడుతున్నారో ఆ వివరా లు కూడా తెలుసు.. మళ్లీ మీరా నారా లోకేష్ గురించి మాట్లాడేది అని ధ్వజమెత్తారు. మంగళగిరి నియోజకవర్గంలో జగన్‌రెడ్డి ఇంటి పక్కన నూతక్కిలో ఎన్ని ఎకరాల భూమి దోచుకున్నావో అందరికీ తెలుసు. నగరిలో కూడా ఆ రెడ్డి మీకు బినామీగా ఉంటూ మీ కోట్ల ఆస్తులను భుజాల మీద మోస్తున్నాడని తెలుసు. ఏపీఐఐసీ చైర్మన్‌గా ఉండగా కోట్ల రూపాయల ఫర్నిచర్ ఒక ఆయనతో కొనిపించి అతనికి కరెంట్ లైన్ కాంట్రాక్టులు ఇచ్చి దండుకున్న విషయం తెలుసు.. నీ అన్నదమ్ములను పక్కన పెట్టుకుని నగరి నియోజకవర్గ ప్రజలను ఎంత నాశనం చేశావో అక్కడి ప్రజలను అడిగితే చెబుతారు.. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.100 కోట్ల దోపిడీ...ఇలా అన్నీ ఒక్కొక్కటిగా బయటకువస్తాయి..ఖబడ్దార్ నోరు జాగ్రత్త అని ధ్వజమెత్తారు.

***నీకు కప్పం కట్టలేక మృతిచెందిన వారి జాబితా ఉంది***

ఏ కాంట్రాక్టరైనా సరే మీకు కప్పం కట్టాల్సిందే ఆ కప్పం కట్టలేక ఒక వ్యక్తి గుండెపోటుతో మృతిచెందాడు. మీకు లంచాలు కట్టలేక గుండెపోటుతో మృతిచెందిన వారి జాబితా మా దగ్గర ఉంది. వడమాల పేట అంజేరమ్మ కనుమ దగ్గర పేద ప్రజలకు సంబంధించిన డీకేటీ భూములు ఎన్ని ఎకరాలు కొట్టేశావో ప్రజలందరికీ తెలుసు. అనధికారికంగా టోల్ గేట్లు నడిపి నగరి నియోజకవర్గ ప్రజల నడ్డి విరిచేసిన హీన చరిత్ర నీది.. అంతేకాకుండా ఒక మహిళను మున్సిపల్ చైర్మన్ చేస్తానని చెప్పి డబ్బులు దండుకుని ఆమెను మానసికంగా హింసించిన నువ్వు నేడు సిగ్గులేకుండా నారా లోకేష్ గురించి మాట్లాడుతావా? అని ధ్వజమెత్తారు. 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి అక్రమంగా తండ్రిని జైల్లో పెట్టినా సహించి ఒంటి చేత్తో పార్టీని నడుపుతూ.. పార్టీ గెలుపునకు కృషిచేసిన నారా లోకేష్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావంటే అది నోరా తాటిమట్టా అనేది నువ్వే తెలుసుకోవాలని హితవుపలికారు.

సాటి నటి జెత్వానీపై పోలీసుస్టేషన్‌లో ఇంటరాగేషన్ పేరుతో చిత్రహింస లు పెట్టినా ఒక్క మాట మాట్లాడని నువ్వు సిగ్గులేకుండా నారా లోకేష్, చంద్రబాబులపై మాట్లాడుతావా? వరదలు వస్తే గొడుగులు పట్టుకుని రీల్స్ చేయడం కాదు.. ఎలా పని చేయాలో..ఏ రకంగా ప్రజలకు భరోసా ఇవ్వాలో.. వారి ప్రాణాలను ఏ రకంగా నిలపాలో వారు చేసి చూపించారు. మంత్రులు అందరూ ఫీల్డ్‌లో నిలబడ్డారు.. నేను ఆరోగ్య కారణా లతో వెళ్లలేకపోయాను.. కనీసం ఎందుకు మాట్లాడుతున్నామనే బుద్ధి కూడా మీకు లేదు. బుడమేరుకు గండ్లు పడటానికి కారణం మీరు కాదా అని ప్రశ్నించారు. ఇసుక, మద్యం, శాండ్, సెంటు పట్టాలు, పేదలకు ఇళ్లు ఇలా ప్రతిదానిలో దండుకున్నారు. ముందు లండన్ లో మీ నాయకుడు ఆస్తుల సంగతి ఏంటో బయటపెట్టాలని హితవుపలికారు. పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలితే ప్రజలే తరిమి తరిమికొడతారని హెచ్చరించారు. బొత్సను ఏ రకంగా తరిమికొట్టారో చూశారుగా.. వైసీపీ నేతలు వరద బాధితులకు ఒక్క బిస్కెట్ ప్యాకెట్ కూడా ఇవ్వలేదు..మళ్లీ సిగ్గులేకుండా మాట్లడుతున్నారని ధ్వజమెత్తారు.

# రెండోరోజూ ముంపు ప్రాంతాల్లో మంత్రి మండిపల్లి పర్యటన









- మెడికల్ క్యాంపుల్లో బాధితులకు వైద్య సేవలపై ఆరా
- బట్టలు, ఆహారం పంపిణీ చేసిన మంత్రి బృందం

విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, పునరావాస శిబిరాల్లో ఆహారం, ఇతర ఏర్పాట్లు చేసినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. వృద్ధులకు, గర్భిణులకు అవసరమైన మందులు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విజయవాడ కృష్ణలంక 17వ వార్డులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం పర్యటించారు. వైద్య శిబిరం ద్వారా 67 రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఒక డాక్టర్, ఇద్దరు సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు సచివాలయం సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. శిబిరంలో అందుతున్న వైద్య సేవల పట్ల అక్కడ ఉన్న వృద్ధురాలిని పలకరించి మంత్రి ఆరా తీశారు. 17 వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల పట్ల అధికారులకు సూచనలు చేసారు. మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరంలో ముంపు బాధితులకు మంత్రి వస్త్రాలను పంపిణీ చేసారు. ఈ కాలనీలో ఉన్న కుటుంబాలు పూర్తి స్థాయిలో వరదకు ప్రభావితం అయ్యాయని వారందరికీ ప్రభుత్వ పరంగా మూడు పూటలా భోజనం అందిస్తూ, సహాయక చర్యలు క్షేత్ర స్థాయిలో అందేలా చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ రాయి రంగమ్మ, అధికార్లు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి మంత్రి పార్థసారథి పరామర్శ

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ కృష్ణలంక ప్రాంతంలోని భ్రమరాంబ పురానికి చెందిన పి.చంద్రశేఖర్ బుడమేరు వాగులో కొట్టుకు పోయి చనిపోగా, ఆయన కుటుంబాన్ని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి గురువారం పరామర్శించారు. ఎంబిఏ చదువుకున్న చంద్రశేఖర్ తన డెయిరీ ఫారంలో పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను వరదల నుంచి కాపాడి ప్రమాదవశాత్తు తాన వాగులో కొట్టుకుపోయి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి పార్థసారథి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందుతుందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రశేఖర్ డెయిరీ ఫారంలోని 40 ఆవులు, గేదెలు ఈ వరదలో కొట్టుకు పోయాయి. అదేవిధంగా కృష్ణ లంకలోని రమాదేవి నగర్ కట్ట వద్ద వరద బాధితులకు మంత్రి పార్థసారథి ఆహారం, మంచి నీరు, పాలు పంపిణీ చేశారు. మంత్రి పార్థసారథి వెంట చింతలపూడి మాజీ శాసనసభ్యుడు గంటా మురళి, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు.. అన్ని విధాలా ఆదుకుంటాం

- పూర్తిస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి సాయం
- ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అహర్నిశలు శ్రమిస్తున్నాం
- 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ
- 10 వేల మంది సిబ్బందితో శరవేగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన



విజయవాడ (చైతన్యరథం): ఊహించని విధంగా విజయవాడ, పరిసర ప్రాంతాలను ముంచెత్తిన వరదతో ఇబ్బందులుపడిన ప్రజలు అధైర్యపడొద్దని.. వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కలెక్టర్ సృజన గురువారం కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు. 24 గంటల వ్యవధిలో 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని.. గత 200 ఏళ్లలో ఎప్పుడూ విజయవాడ, కృష్ణా జిల్లా ప్రాంతంలో ఈస్థాయి వర్షపాతం నమోదుకాలేదన్నారు. ఈ వర్షాల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే బుడమేరుకు గండి పడిన కారణంగా 40 వేల క్యూసెక్కుల నీరు అకస్మాత్తుగా నగరంపైకి వచ్చిందన్నారు. అదేవిధంగా ప్రకాశం బ్యారేజీకి రికార్డు స్థాయిలో 11 లక్షల 43 వేలకు పైగా క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని తెలిపారు. మూడు రకాల ఉపద్రవాలు ఒకేరోజున విజయవాడపై పడ్డంవల్ల ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. 64 కార్పొరేషన్ వార్డుల్లో 32 వార్డులు జలమయమయ్యాయని.. అర్బన్ ప్రాంతాలతో పాటు ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాల్లోని కొన్ని ప్రాంతాలపై కూడా వరద ప్రభావం పడిందని తెలిపారు.

### 24 గంటలూ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షణ

ఊహించని విధంగా విపత్తు సంభవించిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మొత్తం అధికార యంత్రాంగం పనిచేస్తోందని, సహాయక చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక ప్రత్యేక వ్యవస్థని ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారుల భాగస్వామ్యంతో బాధితుల అవసరాలను గుర్తించి, సేవలందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రత్యేక అధికారులు వచ్చారన్నారు. ఈ ప్రత్యేక అధికారులకు ఈ ప్రాంతానికి కొత్త కాబట్టి వారికి సరైన అవగాహన కల్పించడం, వనరులను అందుబాటులో ఉంచడం ఆహారం, రవాణా, డ్రోన్లు, రెస్క్యూ టీమ్స్, పారిశుద్ధ్యం, టెక్నికల్ టీమ్స్.. ఇలా అన్ని బృందాలను సమన్వయపరుచుకోవడం వంటి పనులను ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యతల ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండాలి కాబట్టి.. కంట్రోల్ రూమ్ కేంద్రంగా రాత్రీ,పగలూ అనే తేడాలేకుండా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

### ఆహారానికి ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు

ప్రజలకు నిత్యం ఆహారం, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు వంటి వాటిని అందిస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. తిరుపతి, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి కూడా అవసరం మేరకు వనరులను సమీకరించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మొదటి రెండు రోజులు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని.. బోట్లలో కూడా వెళ్లేందుకు కష్టమైందన్నారు. గత ఆదివారం నాటికి మూడునాలుగు బోట్లు ఉండేవని.. ఈ రోజు 29 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, 300 వరకు బోట్లు వరకు సహాయకచర్యల్లో భాగస్వామ్యమయ్యాయన్నారు. ఒకదశలో హెలికాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీళ్లు, మందులు వంటివి అందించామని, డ్రోన్లు కూడా సహాయక చర్యల్లో కీలకపాత్ర పోషించాయన్నారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి కుదుటుపడుతోందని.. పైన క్యాచ్‌మెంట్ ఏరియాలో ఎలాంటి వర్షం కురియకుంటే, గురువారం రాత్రికి సాధారణ స్థితికి వస్తుందని వివరించారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద 1,43,000 క్యూసెక్కులకు తగ్గిందన్నారు. బుడమేరుకు పడిన మూడు గండ్లలో బుధవారం రాత్రికి రెండు గండ్లు పూడ్చడం జరిగిందని.. మిగిలిన గండిని కూడా పూడ్చే పని జరుగుతోందని.. అదిపూర్తయితే పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందన్నారు.

ప్రస్తుతం ఆహారానికి ఎక్కడా ఇబ్బంది లేదు కానీ, బాధితుల బ్రెడ్స్, మెడికల్ కిట్లు వంటివి అడుగుతున్నారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 26 వార్డుల్లో నీరు దాదాపు బయటకు వెళ్లిందని.. జక్కంపూడి, అంబాపురం, సింగ్‌నగర్‌లోని నందమూరి కాలనీ, వాంబే కాలనీ, కండ్రిగ తదితర ప్రాంతాల్లో ఇంకా నీరు ఉందని.. నీరు తగ్గిన చోట పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. దాదాపు 10 వేలమంది శానిటేషన్ వర్కర్లు ఇందుకు పనిచేస్తున్నారన్నారు. మంచినీరు, కరెంట్ సరఫరాను చాలావరకు పునరుద్ధరించామని.. పూర్తిస్థాయిలో పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

### నష్టాన్ని పూర్తిస్థాయిలో మదించి సాయం

సహాయక చర్యలు అనంతరం శుక్రవారం నుంచి నష్టాన్ని అంచనా వేసే పని మొదలుపెట్టి.. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం తరఫున సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం పరిహారం మొత్తాన్ని కూడా అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ నష్టం జరిగినందున పంట, ఇతర నష్టాలను అంచనా వేసి ప్రభుత్వం ద్వారా పరిహారం అందజేస్తామని కలెక్టర్ సృజన వెల్లడించారు.

# విజయవాడను ముంచిన పాపం జగన్‌రెడ్డిదే

◆వైసీపీ పాలనలో బుడమేరును పట్టించుకోలేదు

◆వైసీపీ నేతలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేశారు

◆కృష్ణానదికి రిటైనింగ్ వాల్ నిర్మించింది చంద్రబాబే

◆ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ



ఒంగోలు, చైతన్యరథం: విజయవాడ నగరాన్ని ముంచిన పాపం జగన్‌రెడ్డిదేనని, వైసీపీ హయాంలో బుడమేరును పట్టించుకోకపోవడం, గండ్లు పడినా పూడ్చకపోవడం వల్లే వరదనీరు ముంచెత్తిందని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ జెడ్పీ చైర్మన్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో విమర్శించారు. వరద నీటిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను కాపాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వామిత్రుడిలా యజ్ఞం చేస్తుంటే, ఆ యజ్ఞాన్ని ఆపేందుకు జగన్ మారీచుడిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వరదలలో జగన్ చేస్తున్న నీచ రాజకీయాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు.

ప్రకాశం బ్యారేజీకి 11.9 లక్షల క్యూసెక్కుల నీటిని తట్టుకునే సామర్థ్యం ఉందని, ఇప్పుడు 11.43 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడు ఇంత భారీగా నీరు రాలేదన్నారు. 2014 %-%19 మధ్య టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు బుడమేరు మరమ్మతుల కోసం రూ.500 కోట్లతో ప్రణాళిక రూపొందించారని తెలిపారు.

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదేళ్లపాటు జగన్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా బుడమేరుకు గండ్లు పడినా పూడ్చలేదన్నారు. పైగా వైసీపీ నేతలు ఇష్టానుసారంగా బుడమేరును ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారని, అందువల్లే నీరు ఉప్పొంగి విజయవాడ నగరాన్ని ముంచేసిందన్నారు.

చంద్రబాబు ఇల్లు మునిగిపోకుండా ఉండేందుకు బుడమేరు గేట్లు ఎత్తేశారని, దానివల్ల విజయవాడ మునిగిపోయిందని, జగన్‌రెడ్డి అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని, అసలు బుడమేరుకు గేట్లు ఉండవనే సంగతి కూడా తెలియని జగన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేయడం మనం చేసుకున్న ఖర్మ అని ఎద్దేవా చేశారు.

విజయవాడలో కృష్ణానదికి అనుకుని ఉండే కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వర్ నగర్ ప్రజలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు 2014 %-%19 మధ్య రూ.192 కోట్లతో 2.88 కిలోమీటర్ల మేర చంద్రబాబు రిట్కెనింగ్ వాల్‌ను నిర్మించారని గుర్తుచేశారు. 2019 మేలో టీడీపీ అధికారం కోల్పోయేనాటికి రిట్కెనింగ్ వాల్ నిర్మాణం కేవలం 200 మీటర్లు మాత్రమే మిగిలి ఉందన్నారు. అయితే రిట్కెనింగ్ వాల్ మొత్తం నేనే నిర్మించానని జగన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారన్నారు. జగన్‌రెడ్డికి కూల్చడమే కానీ, కట్టడం తెలియదన్నారు.

ప్రజలు పడుతున్న అవస్థలు చూసి వారికి సాయమందించేందుకు ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నారని, లక్షల కోట్లు దోపిడీ చేసిన జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులకు మాత్రం పైసా ఇవ్వడానికి మనసు ఒప్పడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిరచారనే కోపంతోనే జగన్‌రెడ్డి ప్రజలపై కక్ష కట్టారని ఆరోపించారు. ఈ సమయంలో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా లేకపోవడం ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే వరదల్లో వేలమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చేదన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తూ ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగారన్నారు. విజయవాడ ప్రజలను ఆదుకునేందుకు పెద్ద మనస్సుతో జిల్లాలోని టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు అహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు, పాలు పెద్దఎత్తున పంపిణీ చేస్తున్నారని తెలిపారు. వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు బాలాజీ పేర్కొన్నారు.

# ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కోగల దిట్ట 'చంద్రన్న'

◆టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



విజయవాడ, చైతన్యరథం: విపత్తుల సమయంలో ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కోగల దిట్ట సీఎం నారా చంద్రబాబు నాయుడు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ప్రశంసించారు. విజయవాడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నిద్రహారాలు మాని విపత్తు సమయంలో బాధితులకు నేనున్నానంటూ భరోసా కల్పించారన్నారు.

జేసీబీ, బల్లకట్టు, ఏ వాహనం పోతే దానిపై వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శించి వారికి ఆహారం, ఇతర సౌకర్యాలు అందే ఏర్పాట్లు చేశారన్నారు. ప్రమాదాలను కూడా లెక్కచేయకుండా చంద్రబాబు వారికి అండగా నిలిచారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నిద్రాహారాలు మాని శ్రమించి ప్రజల హృదయాలను చూరగొన్నారన్నారని, ఎక్కడ చూసినా ప్రజలు చంద్రబాబు గురించి మాట్లాడుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మారుమూల ప్రజల చెంతకు వెళ్లి వారికి భరోసా కలిగించినవారే నిజమైన ప్రజానేత అని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ వరద బాధితుల కోసం రాత్రనకా పగలనకా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

గత ముఖ్యమంత్రి భారీ బందోబస్తు మధ్య పరదాల మాటున పర్యటిస్తే, చంద్రబాబు నాయుడు ప్రజల మధ్య తిరుగుతూ, ప్రజలతో కలిసిపోయారనర్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, వనరులను దోపిడీ చేసిందని, ఆర్థిక సంక్షోభం సృష్టించిందని ఆయన విమర్శించారు.

# అధైర్యపడకండి.. మేమున్నాం

❑వరద బాధితులకు భరోసా కల్పిస్తున్న టీడీపీ నేతలు

మైలవరం (చైతన్యరథం): చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వరదులు విజయవాడ, గుంటూరు జిల్లాలను అతలాకుతలం చేశాయని, జలప్రళయానికి విజయవాడ నగరం చిగుటాకులా వణికిపోయిందని టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. ధారు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణానది పరివాక ముంపు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. ముంపుకు గురైన బుడమేరును రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులతో కలిసి పరిశీలించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో బుడమేరు పెద్దఎత్తున ఆక్రమణలకు గురైందని, వాగులోని గుర్రపుడెక్క, సిల్ట్ తొలగింపు పనులు జగన్ ప్రభుత్వం చేపట్టలేదని ఫలితంగా ఎగువ నుంచి వచ్చిన అధిక వరద కారణంగా నీరుంతా విజయవాడ నగరంలోకి వచ్చిందన్నారు. ఇది ముమ్మాటికీ నాటి పాలకుల నిర్లక్ష్యమేనని బుడమేరకు వాగుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తొలగించాలని ధారు నాయక్ కోరారు. ముంపుకు గురైన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిత్యం పర్యటిస్తూ సహాయక చర్యలు ముమ్మరం చేశారని, ఎవరూ అధైర్యపడొద్దని చివరి బాధిత కుటుంబాన్ని సైతం వరదల నుంచి రక్షిస్తామని ధారునాయక్ తెలిపారు.





# వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకుంటాం

◆ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట (చైతన్యరథం): వరదలో దెబ్బతిన్న వారిని అన్నివిధాలుగా ఆదుకుంటామని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. గురువారం బుదవాడ గ్రామంలో పర్యటించిన ఆయన వరద తాకిడికి కొట్టుకుపోయిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేటి నది ఉధృతంగా ప్రవహించడం వల్ల ఊరిలోకి నీళ్లు చేరడం వల్ల 15 ఇళ్లు పూర్తిగా 450 ఇళు పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు. పూర్తిగా దెబ్బతిన్న వాళ్ళ ఇంటింటికి వెళ్లి వాళ్ళందరిని పరామర్శించి భవిష్యత్తులో పక్కగా ఇళ్లు ప్రభుత్వమే నిర్మించి ఇస్తుందని తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారికి అల్ట్రాటెక్ సిమెంట్ డిస్ట్రిబ్యూషన్ వారు భోజనం అందించారని, అలానే నేటి నుంచి ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఎమ్ ఆర్వోకి సూచించారు. మహిళలు పెద్ద ఎత్తున వచ్చి తమకు జరిగిన నష్టం గురించి రఘురామ్‌కి చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళందరికీ భరోసానిస్తూ గత 40 సంవత్సరాల నుంచి ఇలాంటి విపత్తును నేను చూడలేదని ప్రభుత్వం నుంచి తప్పకుండా మీ అందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుదవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మూగజీవాల ఆకలి తీరుస్తున్న టీడీపీ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్

◆వరదల్లో చిక్కుకున్న పశువులకు గ్రాసం అందజేత

గుంటూరు (చైతన్యరథం): గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలకు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పదుల సంఖ్యలో మూగజీవాలు కొట్టుకుపోగా... మరికొన్ని ఆవులు, గేదెలకు పశుగ్రాసం కొరతతో తల్లడిల్లిపోతున్నాయి. పశువుల దీనస్థితిని చూసి చలించిపోయిన గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మొహ్మద్ నసీర్ తన స్నేహితుడైన కోట పిచ్చిరెడ్డి సహకారంతో ఒక ట్రాక్టర్ ఎండుగడ్డిని వరద ముంపు ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలు, వరదలకు ప్రజలు భోజనం, మంచినీరు అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదే సమయంలో మూగజీవాలు సైతం పశుగ్రాసం దొరక్క ఆకలితో అలమటించిపోతున్నాయని నసీర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ముంపు ప్రాంతాల్లో బాధితులకు భోజనం ప్యాకెట్లు అందించే సమయంలో అక్కడున్న మూగజీవాల దుస్థితి తనను ఎంతో బాధకలిగిందని, వెంటనే గుంటూరులోని రైతులతో మాట్లాడి అందుబాటులో ఉన్న ఎండుగడ్డిని తెప్పించి ముంపు ప్రాంతాల్లోని రైతులకు అందించామని తెలిపారు. మూగజీవాల ఆకలిపై స్పందించిన ఎమ్మెల్యే నసీర్ ఔదార్యాన్ని పలువురు రైతులు అభినందిస్తున్నారు.

## వరద బాధితులకు అండగా కుడుపూడి సత్తిబాబు

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు అండగా వరసగా నాలుగవ రోజు టీడీపీ శెట్టిబలిజ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కుడుపూడి సత్తిబాబు సహాయక కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కృష్ణానది తీరం వద్ద కనకదుర్గ అమ్మవారి ఇంద్రకీలాద్రి దిగువ ప్రాంతంలోని 38, 44వ డివిజన్ల ప్రజలకు ఆహారాన్ని, మంచి నీటి బాటిళ్లను అందించారు. ఏపీ కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబాలను పరామర్శించి గ్లూకోస్ మరియు స్నాక్స్ ఐటమ్స్ కిట్లను పంపిణీ చేశారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో వాసంశెట్టి మధు, గుత్తుల పాండు రంగ, గుత్తుల బలరాం, భాస్కర్, కుడుపూడి వీరబాబు పర్యవేక్షణలో సుమారు 50 మంది పార్టీ కార్యకర్తలతో కలసి పునరావాస కేంద్రాలనుండి బాధితులు తమ ఇండ్లకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు పచ్చేటి సత్య ప్రసాద్ 38వ డివిజన్ లోతట్టు ప్రాంతంలోని సుమారు 500 వరద బాధితులకు ఆహారపు తినుబండారాల కిట్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు టీడీపీ శెట్టిబలిజ సాధికార సమితి తరఫున సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని కుడుపూడి సత్తిబాబు పేర్కొన్నారు.

# గత పాలకుల వైఫల్యంతో ప్రకృతి వైపరీత్యాల రూపేణా పంట నష్టం

◆ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో వరద ముప్పు

◆కొల్లిపర మండల ముంపు ప్రాంతాల పర్యటనలో

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

తెనాలి (చైతన్యరథం): 'ఎన్నడూ లేని విధంగా వరదలు పోటెత్తాయి. గడిచిన ఐదేళ్లలో బ్యారేజీలు, డ్యాం ల నిర్వహణ పట్టించుకుని ఉంటే సమస్య సగం తగ్గి ఉండేది. ఇష్టారాజ్యంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల మూలంగానే అపార వరద నష్టం సంభవించింది.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న వరద ప్రభావిత ప్రాంతాలైన కొల్లిపర మండలంలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పెమ్మసాని గారు గురువారం పర్యటించారు. అత్తలూరిపాలెం వల్లభాపురం మున్నంగి పిడపర్తి పాలెం కొల్లిపర బొమ్మువానిపాలెం గ్రామాలలో పర్యటిస్తూ ముంపునకు గురైన అరటి, పసుపు, నిమ్మ తదితర పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వల్ల తలెత్తిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పంటలపై రైతులు పెట్టిన పెట్టుబడి, పంట బీమా, ప్రత్యామ్నాయ పంటలు తదితర అంశాలపై రైతులతో చర్చించారు. అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖలైన వ్యవసాయ, డ్రైనేజ్, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతూ పంట నష్టం పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాప్ బుకింగ్, భీమా తదితర చర్యల ద్వారా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే కాంపోనెంట్, సబ్సిడీ, బీమా తదితర ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా



చూడాలన్నారు.

### వైసీపీ వైఫల్యం

'వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు నిద్రపోయిన నాయకుల వైఫల్యం కారణంగానే ప్రస్తుతం ఈ స్థాయిలో నష్టం సంభవించింది. బలహీనపడ్డ కరకట్టల నిర్వహణ గాలికి వదిలేసి, బ్యారేజ్, డ్యామ్ ల నిర్వహణను పట్టించుకోకుండా ఐదేళ్లు కళ్ళు మూసుకున్నారు. అప్పటి ఆ తప్పులు మళ్ళీ జరగకుండా టిడిపి ప్రభుత్వం తక్షణ చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంట బీమా తో పాటు ఎరువులు, విత్తనాల సబ్సిడీ ఇతర అంశాల పైన దృష్టి సారించింది. ప్రస్తుత వరద నష్టం, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయ చర్యలు చేపడతాం.' అని పెమ్మసాని గారు వివరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగ



సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ మేదరమెట్ల శ్రీనివాసరావు తదితర గ్రామ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి ఆలపాటి రాజా

లంక గ్రామాల్లో పంట నష్టం తీవ్రంగా జరిగింది. వరి పంటకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అన్నవరపు లంక, కొత్తూరు లంకలో పంటలు పూర్తిగా నీట మునిగాయి. పరిస్థితిపై కేంద్ర సహాయ మంత్రి నేడు, రేపు కొల్లిపర, తెనాలి మండలాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించబోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో హుద్ హుద్ తుఫాను తర్వాత యుద్ధ ప్రాతిపదికను తీసుకున్న చర్యల విధంగానే నేటి వరద నష్టం తర్వాత కూడా సహాయక చర్యలను అమలు చేస్తున్నారు. ఆ కారణంగానే రెండు రోజుల్లో విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి పూర్తిగా భోజనం ఇతర సదుపాయాలు కల్పించగలిగారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన పంచుమర్తి అనురాధ

◆ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం.

◆కేజీ చొప్పున ఐదు రకాల సరుకులు అందజేత

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి 24వ వార్డులోని కోసూరు రాజశేఖర్ రైస్ మిల్లు వద్ద చేనేత కార్మికుల కుటుంబాలకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 79 కుటుంబాలకు స్థానిక నాయకులతో కలిసి నిత్యావసర సరుకులు అందజేశారు. ఒకోక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, కేజీ చొప్పున కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు, పంచదార, బంగాళదుంపలు అందజేశారు. అనంతరం వరద ముంపునకు గురైన చేనేత మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో వరదల వల్ల మగ్గాలలోకి నీరు చేరి 1455 చేనేత కుటుంబాలు ఉపాధి కోల్పోగా ఆ కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ చొరవతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వరదలు వచ్చినప్పుడల్లా చేనేతలు జీవనోపాధిని కోల్పోయి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇది గుర్తించిన నారా లోకేష్ వారికి నిత్యావసర సరుకులు అందేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నారు. నారా లోకేష్ నియోజకవర్గాన్ని కన్నబిడ్డలా చూసుకుంటున్నారన్న దానికి ఇదే నిదర్శనమన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఆర్కే ఏ నాడు నియోజకవర్గ సమస్యలను పట్టించుకోలేదని పైగా కక్షపూరితమైన రాజకీయాలు చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చేనేతల



అందరి తరుపున మంత్రి నారా లోకేష్‌కు ఆమె ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంద్రు శ్రీనివాసరావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి కమిటీ సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, 24వ వార్డు అధ్యక్షులు గంధి చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ మంద్రు రాము, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు అవ్వారు కృష్ణ, టీడీపీ నాయకులు దామర్ల చంద్రం, పోట్లబత్తుని శివశంకరరావు, వెలుగోటి అన్నపూర్ణ, ఆకురాతి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



30వ డివిజన్ వాంబే కాలనీ వాసులకి పాలు, భోజనం, వాటర్ బాటిళ్లు అందజేస్తున్న 30వ డివిజన్ పరిశీలకులు, టీడీపీ రాష్ట్రకార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు సైతం పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ..
## మేము సైతం అంటూ రాజమండ్రి సెంట్రల్ జైల్ ఖైదీలు

◆25 వేల మంది బాధితులకు టమాటా బాత్ ప్యాకెట్లు

రాజమండ్రి, (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు మేము సైతం అంటూ పెద్దమనసుతో సాయానికి ముందడుగు వేశారు. జైలు పర్యవేక్షణాధికారి ఎస్ రాహుల్ నేతృత్వంలో పాతిక వేల మందికి టమాటా బాత్ (ఉప్మా) ప్యాకెట్లు సిద్ధం చేసి గురువారం తెల్లవారు జామున విజయవాడకు పంపించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి వారి ఆదేశాల మేరకు, జైళ్ల శాఖ డీజీ కుమార్ విశ్వజిత్ ప్రోద్బలంతో ఖైదీలు శ్రమించి టమాటా బాత్ తయారు చేశారు. ఒక్కో ప్యాకెట్ లోని 300 గ్రాముల ఉప్మాను ప్రత్యేక ప్యాక్ లలో పొట్లం గా కట్టారు. కలెక్టర్ గారి పర్యవేక్షణలో వీటిని విజయవాడలోని బాధితులకు అందించేందుకు పంపించారు. పర్యవేక్షణాదికారి దగ్గరుండి స్వీయ పర్యవేక్షణలో ఈ అల్పాహారం తయారు చేయించారు.

గతంలో కరోనా సమయంలో కూడా రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలు లక్ష మాస్కులు తయారుచేసి (కుట్టి) ఇవ్వటం గమనార్హం. ఖైదీలు మానసిక పరివర్తన ద్వారా పెద్ద మనసు చేసుకొని ఇలాంటి విపత్తుల సమయంలో బాధితులను ఆదుకోవడంలో సెంట్రల్ జైల్లోంచే తమ వంతు మానవతా సహాయాన్ని అందించడం ఎంతో ఆనందమని సూపరింటెండెంట్ శ్రీరామ్ రాహుల్ పేర్కొన్నారు. ఆపదలో బాధితులను ఆదుకోవటం మానవత్వమని ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. ఈ జల విపత్తు వేళ దాతలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్, జైలు శాఖ డీజీ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడిన ఖైదీలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు . అభినందనలు తెలిపారు.



# పిఆర్ఓల పేరుతో దందా చేస్తున్న వైసీపీ మూకలను తరిమికొట్టండి

◆టీటీడీ అడిషనల్ ఇఓ వెంకయ్య చౌదరికి

ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ ఇఓ వెంకయ్య చౌదరి గారిని కలిసి ఎదుర్కొంటున్న పలు సమస్యలను విన్నావించడం జరిగింది . ఈ సందర్భంగా తిరుమల ప్రైవేట్ హోటల్స్ లో అధిక ధరలకు నాసిరకం భోజనాలు విక్రయించడం. ధరల పట్టిక ఏర్పాటు చెయ్యడం , తిరుమలలోని వివిధ ప్రైవేట్ మఠాల



అగడాలు , అధిక దోపిడీ, మ్యారేజ్ కాంట్రాక్టుల పేరుతో దందాలు మొదలైన సమస్యలు , తిరుపతి గోశాల నందు గోవులకు నాసిరకంగా అందిస్తున్న ఫీడ్ మరియు ఇతర సమస్యల పైన, ప్రైవేట్ అతిథి గృహాల నందు సామాన్య భక్తులకు వసతి కల్పించాలని, సౌకర్యాలను మెరుగుపరచాలని, విన్నవించడం జరిగింది.గత వైఎస్ పాలనలో టిటిడి ఆధ్వర్యంలోని కళ్యాణ మండపాలను ప్రైవేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడం వలన వారు టీటీడీ నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రైవేట్ కార్యక్రమాలకు అనుమతించడం జరిగింది. ఆ లీస్ అగ్రిమెంట్ ను రద్దు చెయ్యాలి, నియంత్రించాలని కోరడమైనది. కొండపైన స్వామివారి దర్శనానికి విఐపి లు అందిస్తున్నటువంటి దర్శనం టికెట్లు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు పిఆర్ఓల పేరుతో తిరుమల లో తిష్ట వేసి దళారులుగా అవతారం ఎత్తి భక్తుల దగ్గర నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ,దీని నియంత్రించాలని అడిషనల్ ఇఓ వెంకయ్య చౌదరి నీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్త గిరి ప్రసాద్,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి శేషాద్రి నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ సెక్రటరీ కృష్ణమూర్తి, లీగల్ సెల్ విభాగం కార్యదర్శి అంజన్ సింగ్, అలిపిరి రవి తదితరులు పాల్గొనడం జరిగింది.